# నరకాగ్ని

# NARA JAHANUM

పరిశోధకుల వ్యాసాలు

**మౌలానా వహీదుద్దీన్ ఖాన్**

ఇస్లామీ కేంద్రం ప్రచురణలు

మక్తబా అర్రిసాల, న్యూఢిల్లీ

# Explore our Digital Resources



**Goodword Quran App**

Download the free app and access the complete text and audio of the Quran in numerous languages



**Ebooks**


Inspire yourself with a range of free ebooks on peace and spirituality




**Audiobooks**


A range of free audiobooks to keep you inspired and motivated

# Books on Peace and Spirituality





**The Seeker's Guide**

Questions on God, Islam, peace, spirituality and wisdom.




**Discovering God**

Discover God and His attributes by reflecting on nature, universe and life's events.




**Leading A Spiritual Life**

The art of spirituality is to extract food for the soul from life's different circumstances.

# నరకాగ్ని

# NARE JAHANUM

పరిశోధకుల వ్యాసాలు

**మౌలానా వహీదుద్దీన్ ఖాన్**

**ఇస్లామీ కేంద్రం ప్రచురణలు**

**మక్తబా అర్రిసాల, న్యూఢిల్లీ**

# NARE JAHANUM
## By Maulana Wahiduddin Khan

No prior permission is required from the publisher
for translation of this book and publication of its
translation into any language.

**Price : 20-00**

Published by :
**HABIB MOHD**
1272, Road No. 63,
Jubliee Hills, Hyderabad - 500 033

# విషయ సూచిక


ముందు మాట ...................... 2
1. జీవిత సత్యం ......................4
2. విశ్వాస విప్లవం ....................5
3. పరీక్ష ................................6
4. తెలుసుకోవలసిన విషయం ........7
5. ఆ రోజు ............................8
6. ఘనత మాత్రమే ....................9
7. రేపటిని గురించి తెలుసుకోండి ..10
8. వెళ్ళక ముందే ....................11
9. అదే గనక అర్థమయితే ..........12
10. ఆహ్! ఈ మనిషి ................13
11. నిలువనీడ లేని వేళ ............14
12. భ్రమ ...........................15
13. ఎవరి సహవాసం? .............16
14. దేవుడు సాక్షాత్కరించినపుడు ..17
15. మృత్యువు నేర్పే పాఠం ........18
16. కుహనా ప్రతిష్ఠ .................19
17. అన్నిటికన్నా గొప్ప అశక్తత .....20
18. జీవన యాత్ర ..................21
19. విచిత్రమయిన కోలుపాటు .....22
20. దేవుని నీడ .......................23
21. సమాధి ద్వారం .................24
22. మరణం తథ్యం .................25
23. అంతిమ ఘడిమ .................26
24. రాబోయే రోజు .................27
25. మృత్యుస్మరణ ...................28
26. కడు విచిత్రం ఈ పరధ్యానం ..29
27. మనిషి ఒంటరివాడు ...........30
28. పరలోక తుఫాను ...............31
29. తెలియదు పాపం! ..............32
30. ప్రళయ గర్జన ...................33
31. తీర్పు దినం .....................34
32. ఒకే అవకాశం ..................35
33. సిసలయిన గెలుపోటములు ...36
34. అతి పెద్ద భూతకంపం ........37
35. విత్తనాన్ని బట్టి ఫలం .........38
36. అతి త్వరలో ...................39
37. ధర్మకాంటా ....................40
38. మరణానంతరం ...............41
39. దేవుని న్యాయస్థానంలో .......42
40. మహావిపత్తు ....................43
41. పరలోక ప్రకటన ..............44
42. సందేశ బాధ్యత ...............45
43. అప్పుడేమౌతుంది? ............46
44. ఇస్లాం సారం ..................47
45. జనసందోహం మధ్య నిశ్శబ్దం 48

بسم الله الرحمن الرحيم

అమిత దయామయుడు. అపార కృపాకరుడగు అల్లాహ్ పేరుతో...

ముందు మాట

జీవితంలో అన్నింటికన్నా బలమైన భావన భీతి భావనే. మనిషి ఆలోచనలను, ఆచరణలను భీతి భావన మేల్కొల్పినంతగా మరేదీ మేల్కొల్పదు.

ప్రపంచంలోని కార్యకలాపాలన్నీ ఏదో ఒక భయం నుండి పుట్టుకు వస్తాయి. ఆర్థిక దుస్థితి నెలకొనే భయం, అవమాన పరచబడతానేమోనన్న భయం, సూపర్ పవర్ల భయం, శత్రు రాజ్య భయం, మరేదయినా భయం – ఇలా ప్రతి ఒక్కరూ ప్రత్యక్షమైన లేక పరోక్షమయిన భయం వల్ల తమ వ్యూహాన్ని రూపొందించుకుంటారు.

అయితే ఈ భయాలన్నీ బూటకమైనవి. సిసలయిన భీతి ఒక్క దైవభీతి మాత్రమే. దాని ప్రేరణతోనే మనిషి క్రియాశీలుడు కావాలి. భయపడటానికి, భారం మోపడానికి అర్హుడు ఆ ఏకేశ్వరుడు మాత్రమే. ఇతరత్రా భయాల ప్రాతిపదికపై చేపట్టబడే కార్యకలాపాలన్నీ బూటకమైనవి. అర్థంలేనివి. దైవభీతి ప్రాతిపదికగా నెలకొల్పబడినవి మాత్రమే సరైనవి, సత్య బద్ధమైనవి.

దేవుడు సమస్తాన్నీ సృష్టించారు. ఆయనే సమస్తానికీ యజమాని. సర్వాధికారాలు ఆయన చెప్పుచేతల్లో ఉన్నాయి. మనిషి ఒక్కడైన దేవుడికి భయపడటానికి ఈ ఆధారం ఒక్కటిచాలు. అయితే విషయం ఇంతటితోనే ఆగదు. అంతకన్నా ముఖ్యమయిన విషయం ఏమిటంటే. దేవుడు మనిషిని కేవలం సృష్టించి గాలికొదిలేయలేదు. ఆఖరికి ఆయన ప్రతి ఒక్కరినీ తన వద్దకు పిలుస్తాడు. ఆనాడు ఆయన అందరినుంచీ వారి కర్మల లెక్క తీసుకుంటాడు. ప్రతి ఒక్కరికీ – వారి ఆచరణల ప్రకారం పుణ్యఫలమో, పాపఫలమో ఇస్తాడు.

సంఘటన యొక్క ఈ స్వరూపం జీవన వ్యవహారాన్ని అత్యంత సున్నితం చేసివేసింది. ఈ దృష్టితో చూసినపుడు మనిషి తనను తాను దైవానికి అప్పగించుకోవాలి. ఒకవేళ అతను గనక అలా చేయకపోయినట్లయితే వ్యధాభరితమయిన శిక్ష నుండి ఏ విధంగానూ తప్పించుకోడు.

కాబట్టి చేయవలసిందేమిటి? ఈ ప్రశ్నకు ఒకేఒక్క సమాధానం ఉంది. అదేమిటంటే; మనిషి తన స్వయాన్నే గాక, దేవుని ఇతరదాసులను కూడా నరకాగ్ని నుండి కాపాడటానికి కృషి చేయాలి. దైవప్రవక్తలో బోధించిన జీవిత సత్యం ప్రకారం జీవితపు అసలు సమస్య – మనిషి పరలోకంలో దైవాగ్రహం నుండి కాపాడుకోవటం. రాబోయే ఆనాటి యాతన నుండి తనను తాను కాపాడుకోవటం, సమస్త మానవాళిని దాన్నుండి కాపాడుకోమని ఉపదేశించటం. ఇదే ప్రస్తుత ప్రపంచంలో ముస్లిముల ప్రధానకర్తవ్యం. ఇది మినహా వారికి అవసరమయిన మిగిలిన వస్తువులన్నీ ఈ కార్యసాధన ఫలితంగానే ప్రాప్తిస్తాయి.

....... వహీదుద్దీన్.

# జీవిత సత్యం

ఈ విశాల జగతికి ఒక దేవుడున్నాడు. ఆయనే సమస్త వస్తువులను పుట్టించాడు. మరణానంతరం ఆయన మానవులందరినీ సమావేశపరచి లెక్క తీసుకుంటాడు. ప్రతి ఒక్కరికీ వారి ఆచరణను బట్టి శాశ్వతమయిన స్వర్గంలోనో లేక నరకంలోనో ప్రవేశింపజేస్తాడు. బలవంతులయినా, బలహీనులయినా – ఎల్లరూ ఈ పర్యవసానాన్ని ఎదొర్కొనవలసి ఉంది.

ఈ నగ్న సత్యం ఎవరి హృదయంలో నయితే నాటుకుంటుందో అతని జీవితంలో అనూహ్యమయిన మార్పు వస్తుంది. మనిషికి నరంలోకి నెట్టివేసే విషయాలన్నింటి పట్ల అతను అప్రమత్తుడైపోతాడు. మనిషిని స్వర్గవనాలకు అర్హునిగా నిలబెట్టే విషయాలన్నింటి కోసం అతను పరితపిస్తాడు. అన్నింటికన్నా అతనో అల్లాహ్‌కు భయపడసాగుతాడు. అందరికన్నా అధికంగా అతను అల్లాహ్‌నే ప్రేమిస్తాడు.

దేవుని పట్ల ఇటువంటి భావనలను కలిగి వున్న ఈ వ్యక్తి దైవదాసుల యెడల కూడా అటువంటి భావాలనే ఏర్పరచుకుంటాడు. ఒక మనిషికి అన్యాయం చేస్తున్న సమయంలో తనను తాను నరక కూపంలో పడవేసుకోంటున్న భావన అతనికి కలుగుతుంది. సాటి మనుషుల యెడల తలబిరుసుతనం చూపుతున్నప్పుడు అతనికి అనిపిస్తుంది – ప్రతి వ్యక్తి వెనుకా దైవ దూతల దండు నిలిచి ఉందని! తనతో వ్యవహారం నెరపుతున్న వ్యక్తులకు ద్రోహం చేస్తూ అతను భయపడతాడు. వారికి ద్రోహంచేస్తూ అతను భయపడతాడు. వారికి ద్రోహం చేయటం తన్నుతాను నరకాగ్నికి ఆహుతి చేసుకోవటమేనని తలపోస్తాడు. ఇప్పుడతని దృష్టిలో మనిషి మామూలు మనిషికాడు. ప్రతి అస్తిత్వం వెనుక దేవుడు తన అసాధారణమయిన శక్తులతో నిలిచి ఉన్నట్లే అనిపిస్తుందతనికి.

# విశ్వాస విప్లవం

దైవం అన్నిటికన్నా గొప్పశక్తి. ఆయన పట్టు గట్టిది. తీవ్రమయినది. ఆయన విధించే శిక్ష కూడా చాలా తీవ్రమయినదే. అటువంటి దైవాన్ని విశ్వసించటమంటే అదేదో సాధారణ విషయం కాజాలదు. ఎవరి జీవితంలోనయినా దైవంపై విశ్వాస భావన ఏర్పడిందంటే అది అతని వ్యక్తిత్వాన్నంతటినీ కుదిపివేస్తుంది.

విశృంఖలంగా విహరిస్తున్న పులిని చూసినపుడు మనిషి నిలువెల్లా కంపిస్తాడు. అలాగే అతను దైవాన్ని పొందినపుడు అతనిలో అంతకన్నా ఎక్కువ కదలిక వస్తుంది. ఎవరయినా దైవాన్ని విశ్వసించడంటే, తాను దైవాన్ని పొందినట్లు ఒప్పుకుంటున్నాడన్న మాట. ఏ వ్యక్తయినా దైవాన్ని నిజ భావంలో పొందినపుడు దేవుడు అతని కొరకు యదార్థం అయిపోతాడు, తాను అన్నిటికన్నా ఎక్కువగా నమ్మేయదార్థంగా సాక్షాత్కరిస్తాడు. తాను అందరికన్నా అధికంగా భయపడే శక్తిమంతునిగా కానవస్తాడు.

మనిషి హృదయంలో ప్రవేశించి ప్రకంపనలను పుట్టించేదే విశ్వాసం (ఈ మాన్). ప్రళయ ఘడియమ ముందు వచ్చే భూకంపంలా అది మనిషిని ముందు నుంచే జడిపిస్తూ ఉంటుంది.

ఇలాంటి ప్రభావవంతమయిన విశ్వాసం ఎవరికయినా లభించినప్పుడు, వారి అస్థిత్వమందటిపై దైవభీతి అలుముకుంటుంది. తనకన్నా చిన్నవాడైన ఒక మనిషిని అగౌరవసరుస్తున్నప్పుడు, తాను తన ప్రభువు యొక్క ఒకానొక దూతను అగౌరవపరుస్తానన్న భావం కలుగుతుంది. అంతే, తను ఆ పాదమస్తకం దైవభీతిలో వణికిపోతాడు. తనకన్నా ఒక గొప్పతనాన్ని సవాల్ చేస్తున్నానేమోనన్న భావన కలుగుతుంది. తన ముందు సత్యం ప్రస్ఫుటమైన తరువాత కూడా దాన్ని త్రోసిపుచ్చడమంటే; స్వర్గ నరకాలు తన ముందు ప్రత్యక్షపరచినప్పటికీ స్వర్గ వనాలను వదలిపెట్టి నరకకూపంలోకి వెళ్ళి దూకడం వంటిదేనని భావిస్తాడు.

# పరీక్ష

ఒక మనిషి మరో మనిషితో ఏదైనా వ్యవహారం చేస్తున్నప్పుడు దాన్నతను కేవలం ఓ 'మనిషి వ్యవహారం'గా మాత్రమే తలపోస్తాడుజ ఈ కారణంగానే అతను పెడసరితనానికి, అన్యాయానికి పూనుకుంటాడు. దానికి బదులు అతను ప్రతి వ్యవహారం దైవానికి సంబంధించిందేనని గ్రహించాడనుకోండి, అతనెన్నటికీ తలబిరుసు వైఖరికి ఒడిగట్టడు. సుతరామూ అన్యాయానికి పాల్పడడు.

లోకంలో జరిగేదంతా దేవుని అనుమతితోనే, దైవ ప్రణాళికాను సారమే జరుగుతోంది. దాని వెనుక దేవుని పరీక్షా పరమార్థంకని చేస్తూ ఉంది. సంభవించే ప్రతి సంఘటనా తత్సంబంధిత వ్యక్తుల్ని పరీక్షించే నిమిత్తమే. సంభవిస్తుంది. పరిస్థితుల ప్రభావానికిలోను చేసి ఎవరెటువంటి వాడో, ఎవడెటువంటి వాడు కాడో చూడటం జరుగుతుంది.

మనిషి తన పొరుగువానిని, తనతో లావాదేవీలు జరుపుతున్న వ్యక్తిని వేధిస్తున్నాడా లేక అతనిపట్ల న్యాయ సమ్మితంగా వ్యవహరిస్తున్నాడా అనే విషయాన్ని పరిశీలించటం ఒకానొక సంఘటన యొక్క ప్రధాన ఉద్దేశ్యం అయి ఉంటుంది. మనుషులు తమ కొరకు ఇష్టపడే త్రాసునే ఇతరుల కోసం కూడా ఇష్టపడుతున్నారా లేక ఇతరుల కొరకు వేరే తూనికను కోరుతున్నారా అనే విషయాన్ని గమనించటం ఇంకొక సంఘటన యొక్క ఉద్దేశ్యం అయి ఉంటుంది. ఎవరు తమ స్వలాభానికి ప్రాముఖ్యం ఇస్తారో, మరెవరు స్వార్థాన్ని కాలదన్ని సత్యం వైపుకు సాగిపోతారో పరీక్షిచే నిమిత్తం. వేరొక సంఘటన సంభవిస్తుంది.

ఈ సంఘటనచే ఈ అవకాశాలే మనిషికి సంబంధించిన శాశ్వత భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఈ అవకాశాలు ఎదురైనపుడు కొందరు సమంజసమై! వైఖరిని అనుసరించి తమను స్వర్గానికి యోగ్యులుగా నిలబెట్టుకుంటారు. మరి కొందరు తప్పుడు విధానాన్ని అవలంబించి తమను నరకాగ్నిలో పడవేసుకుంటారు.

# తెలుసుకోవలసిన విషయం

ప్రస్తుత ప్రపంచంలో మనిషి తనను స్వతంత్రునిగా ఊహించుకుంటున్నారు. అతను నిర్భయుడై కోరిందల్లా చేస్తున్నాడు. చెప్పదలచిందల్లా చెబుతున్నాడు. తన చేతికి సిరి చిక్కితే తన భవిష్యత్తు ఉజ్వలమైపోయిందనుకుని సంబరపడుతున్నాడు. తనకు అధికారం హస్తగతమైతే, అది శాశ్వతం అనుకుని దాన్ని దుర్వినియోగం చేస్తున్నాడు. ప్రతి మనిషీ నిక్షేపంగా ఉన్నాడు. ప్రతి ఒక్కడు చిరునవ్వులు చిందిస్తూ తన గమ్యం వైపుకు సాగిపోతున్నాడు – అంతలోనే ఉన్నట్టుండి మరణ శాసనం వెలువడుతుంది. దైవదూతలు హాజరవుతారు. అతన్ని ప్రస్తుత లోకం నుంచి తీసి నిస్సహాయుడైన మనిషి వలె మరో ప్రపంచంలోకి చేరుస్తారు.

ప్రతి మనిషీ వ్యవహారమూ ఇంతే. భయంకరమయిన ఈ ఘడియ ఆసన్నమవగానే, తన అంచనాలకు విరుద్ధంగా ఉన్న పరిస్థితి స్వరూపాన్ని చూసి మనిషి కలతచెందుతాడు. తల్లడిల్లిపోతాడు ఇప్పటి వరకూ తాను దేన్ని అత్యంత గొప్ప వస్తువుగా తలపోస్తూ వచ్చాడో అది వట్టి బూటకమని అతనికి అర్థం అవుతుంది.

ఈ ప్రయత్నంగా అతను ప్రకటిస్తాడు – నేను ఇప్పటిదాకా సర్వ స్వతంత్రుడినని భావించే వాణ్ణి. కాని నేను నిర్బంధుడనని తేలింది. నన్ను నేను శ్రీమంతుడినని భావించి పొంగిపోయేవాణ్ణి. కానీ నేను వట్టిచేతులతో రావలసి వచ్చింది. నా దగ్గర అధికారం ఉందని తలపోసే వాణ్ని. కాని ఇక్కడ నాకు సహాయపడే నేస్తాలెవరూ లేరు.

ఆహా! మనిషి దేన్ని గురించి అన్నిటికన్నా ఎక్కువగా తెలుసుకోవాలో దాన్నే అతను తెలుసుకోవటంలేదు.

# ఆ రోజు....

నేడు మానవుడు ప్రపంచంలో హాయిగా తింటున్నాడు. తాగుతున్నాడు. ఇల్లు కడుతున్నాడు. పదవులు పొందుతున్నాడు. ప్రమోషన్లు సాధిస్తున్నాడు. తాను కోరినదాన్ని సమ్మతించి ఆమోదిస్తున్నాడు. తాను కోరినదాన్ని సమ్మతించి ఆమోదిస్తున్నాడు. తాను కోరిన దాన్ని త్రోసి రాడంటున్నాడు. తాను తలచింది చెప్పడానికి, తనకు నచ్చింది చేయడానికి, తాను మెచ్చిన దిశలో జీవన యాత్ర సాగించడానికి మనిషి స్వేచ్ఛను కలిగి ఉన్నాడు.

పరిస్థితుల ఈ స్వరూపమే మనిషిని మోసంలో పడివేసింది. తన ఈ స్థితి శాశ్వతమైనదని అతను తలపోస్తున్నాడు. కాని అతని నిజస్థితి ఏమిటంటే ప్రస్తుతం అతను పరీక్షావస్థలో ఉన్నాడు. ఏదైతే ఇక్కడ అతనికి ప్రాప్తమై ఉందో అది తాత్కాలిక ప్రాతిపదికపై లభించింది. అతని సాధన సంపత్తులన్నీ అతన్నుంచి లాక్కునే రోజు త్వరలోనే రానున్నది. ఆఖరికి సతతం అతనికి అతుక్కుని ఉండే అతని దోస్తులు సయితం అతన్నుంచి వేరు చేయబడతాయి. దుర్భరుడైన అపరాధిగా తాను తన యజమాని సమక్షంలో హాజరుపరచ బడ్డానని అతను గ్రహిస్తాడు.

ఆ రోజు నిమ్నోన్నతను, మెట్టపల్లాలన్నీ సమసిపోతాయి. భయ భ్రాంతులతో ప్రజలు నోళ్ళు మూతబడిపోతాయి. మనిషి అస్థిత్వం తప్ప మిగిలిన వస్తువులన్నీ అతని తోడును వదిలేస్తాయి. అన్యాయానికి పాల్పడి కూడా సాఫల్యం పొందడం ఆనాడు ఎవరి తరమూకాదు. పరుల హక్కులను నెరవేర్చకుండా ఆ రోజు హక్కు కోసం డిమాండు చేసే సాహసం ఎవరికీ ఉండదు.

రానున్న ఆ రోజును ఎవరయితే ఈ రోజే కనుగొన్నారో వారే సఫలీకృతులు. మరే వ్యక్తయితే ఈ రోజే కనుగొన్నారో వారే సఫలీకృతులు. మరే వ్యక్తయితే దానిని రేపు చూస్తాడో అతనికి పరాభవం తప్ప మరొకటి లభించదు. కులకాలం అతను నరకాగ్నిని భరిస్తూ ఉండవలసి ఉంటుంది.

# ఘనత మాత్రమే

ఈ ప్రపంచంలో మనిషికి తనదైన స్వంత బలమంటూ ఏదీలేదు. ఏ వ్యక్తీ ఎవరికీ ఏదీ ఇవ్వడు. ఎవరి నుంచీ ఏదీ లాక్కోలేడు. ఈ ధరణిపై జరిగే ప్రతి సంఘటనా దైవనుమతితోనే జరుగుతుంది. ఇక్కడ మనిషికి ఉన్న పోజీషన్ అల్లా ఏమిటంటే అతను నిరంతరం పరీక్షించబడుతున్నాడు. ఆ పరీక్షకూడా సంకల్పానికే పరిమితం. సంకల్పించుకోవటం మినహాయిస్తే మరేదీ మనిషి వశమైలేదు.

జరిగేదంతా కారణాల దృష్ట్యా జరుగుతున్నట్టు పైకి కనిపిస్తుంది. కాని కారణాల స్థాయి కూడా బహు పరిమితమైనది. ఈ ప్రపంచంలో ఏదైనా ఒక సంఘటనను ఉనికి లోకి తీసుకురావాలంటే ఆ సంఖ్యాకమయిన దశలను అధిగమించవలసి ఉంటుంది. అది మనిషి తరం కాదు. యదార్థానికి దేవుడే తన దూతల ద్వారా ఈ దశలన్నింటినీ సమకూరుస్తాడు.

మనిషిని పరికించడానికి మాత్రమే సంఘటనలు అతని ముందుకు తీసుకురాబడతాయి. వివిధ వైఖరులలో ఏ వైఖరిని దాసుడు ఎంచుకుంటాడో చూసే నిమిత్తం దేవుడు సంఘటనను సృష్టిస్తాడు. ఒకసారి ఒక పరిస్థితికిలోను చేసి దాసుడు తన నోటిని సత్యం కొరకు ఎత్తుతాడో లేక అసత్యం కొరకు ధ్వజమెత్తుతాడో పరీక్షించటం జరుగుతుంది. మరో సంఘటనను సృజించి మనిషి న్యాయం కొరకు గట్టిగా నిలుస్తాడో లేక అన్యాయం అధర్మం వైపుకు మొగ్గు చూపుతాడో చూడటం జరుగుతుంది. మనిషి వాగ్ధానానికి పట్టుబడతాడో లేక వాగ్ధాన భంగానికి ఒడిగడతాడో చూసే నిమిత్తం వేరొక సంఘటనలో అతన్ని పడవేయటం జరుగుతుంది.

యదార్ధమేమంటే సంఘటనలు సతతం దైవం తరపున ఉనికిలోకి తీసుకురాబడతాయి. మనిషికి లభించేది 'ఘనత' మాత్రమే మంచిది కానివ్వండి, చెడు కానివ్వండి.

# రేపటి గురించి తెలుసుకోండి

ఈ ప్రపంచం పరీక్షా స్థలం. ఈ ప్రపంచంలో ప్రతి మనిషికీ ఏదో ఒక స్థాయిలో – ఏదో ఒక పరిధిలో – స్వేచ్ఛాధికారం ఇవ్వబడుతుంది. ఒకరి నిర్ణయాధికార పరిధి పరిమితమైనదైతే మరొకరి నిర్ణయాధికార పరిధి విస్తృతంగా ఉంటుంది. కాని విచిత్రం ఏమిటంటే ప్రతిమనిషీ, ఎదుటి వ్యక్తి తన అధికార పరిధిలో ఎలా తయారవుతాడో తాను కూడా అలాగే తన అధికార పరిధిలో రూపొందుతాడు. బాహ్య రీతిలో ప్రజల్లో ఎంత వైవిధ్యం ఉన్నా వాస్తవికత దృష్ట్యా మాత్రం వారిలో ఎలాంటి వైవిధ్యం ఉండదు.

ప్రతి మనిషీ మరొకన్ని పాడు చేసేందుకు ఎదురుచూస్తూ ఉంటాడు. ప్రతి ఒక్కడూ ఎదుటివాని ప్రవర్తనను ఖండించదలుస్తాడు. ఎదుటి వ్యక్తిని అతని స్థానం నుంచి తొలగిస్తే ఆ ఖాళీ స్థానం తనకు సంప్రాప్తమవుతుందన్న ఆలోచనతో ప్రతి ఒక్కరూ మునిగి ఉంటాడు. తన కొరకు నిరీక్షిస్తున్నది ఆ ఖాళీ స్థానం కాదని, తన సమాధి తన కోసం వేచి ఉందన్న యదార్థాన్ని అతను మరచిపోతాడు. ఎదుటివాని వినాశాన్ని గురించి కలలు గనేవాడు ఆఖరికి తానే వినాశపు చివరి అంచుల్లో నిలబడిన సంగతిని తెలుసుకుంటాడు.

ఈనాడు తనను విజేతగా ఊహించుకుని గర్వపడే ప్రతివ్యక్తీ రేపు తనను విఫలొడిగా చూడవలసిన దిక్కుమాలిన పరిస్థితికి లోను చేయబడతాడు. ఈ సంఘటన అనుదినం సంభవిస్తూనే ఉంది. కాని ఏ వ్యక్తీ ఇవ్వాళటి తర్వాత రాబోయే రేపును చూడడు. ప్రతి వ్యక్తీ తన 'నేటి' తెలుసుకోవటంతో నిపుణుడు. కాని ఎవరికీ రాబోయే తన 'రేపు'ను గురించి బొత్తిగా తెలియదు.

తమ 'నేటి'ని కనుగొన్న వారలారా! మీ 'రేపు'ను గురించి తెలుసుకోండి. ఎందుకంటే మీరు ఎదుర్కొనవలసి ఉన్నటి 'నేటి'ని కాదు 'రేపటి'ని.

# వేళకు ముందే...

ఈ ప్రపంచం పరీక్షాలయం. ఇక్కడ ప్రతి మనిషీ తన పరీక్ష వ్రాస్తున్నాడు. అతను కోరితే సదాచరణ ద్వారా పరీక్షలో ఉత్తీర్ణుడూ కాగలడు. పరధ్యానానికిలోనై పరీక్షలో తప్పునూగలడు. వైఫల్యం ప్రతి మనిషినీ వెంటాడుతోంది – అది మనిషికి ఎంతగా సహించరానిదైనా సరే అతన్ని తరుముకురావటం మాత్రం మానదు.

ఈ విషయంలో మనిషి ఉపమానం ఐసు ముక్కలను అమ్మే దుకాణంవానిలాంటిది. అనుక్షణం ఐసు (మంచు) కరుగుతూనే ఉంటుంది. కాబట్టి ఐసు కరిగిపోకముందే దాన్ని అమ్మి సొమ్ము చేసుకున్న వ్యాపారి మాత్రమే విజయం సాధించాడు. లాభం అర్జించాడు. అదే అతను గనక అమ్మకంలో ఆలస్యం చేస్తే చివరకు ఏమీ మిగలదు – అసలుకే నష్టం వస్తుంది.

మనిషి జీవితం కూడా ఇలాంటిదే. వయసు మీద పడుతున్న కొద్దీ మనిషి ఒక తీవ్రమయిన పర్యవసానం వైపుకు సాగిపోతుంటాడు. ఆ పర్యవసానం ఎదురవటం తథ్యం. దాన్నుండి కాపాడుకునే ఉపాయం ఒకటుంది. అదేమిటంటే – అది సంభవించకముందే మనిషి తన జీవితాన్ని సద్వినియోగం చేసుకునే మార్గాన్ని అన్వేషించటం.

ఐసు కరిగిపోక ముందే దాన్ని అమ్మి సొమ్ము చేసుకున్న వాడే సిసలైన సఫలీకృతుడైన వ్యాపారి. అలాగే తన జీవితం పరిసమాప్తమవక ముందే, తన వయసును సత్కార్యాలతో వెచ్చించిన వాడే విజేత. పరలోకం రాకముందే పరలోకం కొరకు కావలసిన సామాగ్రిని సమకూర్చుకున్నవాడే ధన్యజీవి.

# అదే గనక అర్థమయితే...

ప్రస్తుతి ప్రపంచం పరీక్షా ప్రపచం. ఈ ప్రపంచంలో మనిషి కొరకు మార్గదర్శకత్వపు అవకాశాలున్నట్లే అప మార్గపు ద్వారాలు కూడా తెరువబడి ఉన్నాయి. ప్రతి మనిషీ తాను తలచిన దిశలో నడిచే స్వేచ్ఛను, తాను కోరిన అవకాశాలను వినియోగించుకునే అధికారాన్ని, తన శక్తులను తాను అభిలషించే పనుల్లో ఉపయోగించే స్వతంత్రతను కలిగి ఉన్నాడు.

ఈ లోకంలో సత్యనాదాన్ని త్రోసి పుచ్చాలనుకున్న వానికి ఎంతో అందమయిన మాటలు లభిస్తాయి. వాటి ఆసరాతో తనను మిథ్యా విశ్వాసాలకు ఆలవాలం చేసుకోగలడు. ఇక్కడ అతను ధర్మం (దీన్) యొక్క సత్య సందేశాన్ని విస్మరించి కూడా తనకు ఆశ్రయం ఇచ్చే స్థానాలను సంపాదించుకో గలుగుతాడు. అయితే తెర తొలగిపోయినవాడు బండారం బయటపడుతుంది.

ప్రళయ దినపు శంఖం పూరించబడినపుడు ............ విశ్వప్రభువు తన ఉగ్రరూపంలో ప్రస్ఫుటమవుతాడు. ఆనాడు మనిషి నిస్సహాయుడైపోతాడు. అప్పటి దాకా తాను ధిక్కరిస్తూ వచ్చిన విషయాలనే సత్యాలుగా నమ్మటం తప్ప గత్యంతరం లేని పరిస్థితి ఏర్పడుతుంది.

యదార్థమేమిటంటే మనిషి రాబోయే ఆ దినపు ప్రచండ రూపాన్ని గనక అర్థం చేసుకున్నాడంటే అతను అవాక్కయిపోవాలి. ఎన్ని నీతి బోధలు చేసినా హింస నుండి ఆపలేని అతని చేతుల్ని అది కట్టిపడేయాలి.

# ఆహ్! ఈ మనిషి!

నేడు మనిషి ప్రమత్తతకులోనై ఉన్నాడు. తనకు పర్యవేక్షించే శక్తి ఏదీ తనపై లేనట్లే అలసత్వంలో పడి ఉన్నాడు కాగా; మృత్యువు అనుదినం అతన్ని హెచ్చరిస్తూ ఉంది. ఎవరి సిఫారసూ చెల్లరని ఒకనొక యదార్థ ఘటనకు అతనులోను కాబోతున్నాడని మృత్యువు ఘోషిస్తూనే ఉంది. మనిషి ఎంత అశక్తుడు! అయినా వాడు తన్నుతాను స్వేచ్ఛా జీవినని ఊహించుకుని సంబరపడుతున్నాడు.

మనిషి వాగ్ధానం చేస్తాడు. అయితే తర్వాత దాన్ని విస్మరిస్తాడు. తాను ఎవరోఒకరి హక్కును నెరవేర్చాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కాని దాన్ని నెరవేర్చడు. మనిషి ముందు ఒకానొక సత్యం వచ్చి నిలుస్తుంది. కాని వాడు దాన్ని సమ్మతించి స్వీకరించడు. వాడు చిన్నలను ఊపేక్షించి గొప్పోళ్ళను స్వాగతిస్తాడు. వాడు తన జీవితాన్ని నియమబద్ధం చేసే బదులు మనోవాంఛలకు లోబరుస్తాడు. వాడు బలవంతుల ఎదుట అణగిమణగి ఉంటాడు కాని బలహీనుల్ని అణచివేస్తాడు. వాడు దైవాన్ని కేంద్ర బిందువుగా చేసే బదులు తన స్వయాన్నే తన కొరకు కేంద్ర స్థానం చేసుకుంటాడు. వాడు స్వర్గాభిలాషులో, నరకయాతన, భయంతో జీవించే బదులు ప్రాపంచినాభిలాషలో, ప్రాపంచిక నష్టాల భయంతో జీవిస్తాడు.

ఈ పనులన్నీ చేస్తూ కూడా మనిషి, తన వైఖరి ద్వారా తాను నరకానికి చేరువలోకి వెళుతున్నానని, స్వర్గానికి అయోగ్యుడుగా నిరూపించు కుంటున్నానన్న సంగతిని మరచిపోతాడు. ఆహ్! మనిషి దేని కొరకు తహతహ లాడాలో దానిపట్లనే తహతహలాడటం లేదు. దేన్ని తలచుకుని వాడు భీతిలో కుమిలిపోవాల్సిందో ఆ వస్తువు పట్లనే అతను నిర్భయంగా ఉన్నాడు.

# నిలువనీడలేని వేళ....

ఒక మనిషికి నరకవాసి అని అనడానికి కొన్ని ఆనవాళ్లు ఉంటాయి. ఉదాహరణకు; వాడు సత్యానికి లొంగడు. కానీ బలానికి లొంగిపోతాడు. మంచితనం, సమంజసత్వాలను ఖాతరు చేయడుగాని లాఠీ ఝుళిపించబోయే సరికి దాసోహమంటాడు.

దేవుడు తీర్పు దినాన తన అద్వితీయమయిన శక్తులతో ప్రత్యక్ష మవుతాడు. అయితే ఆయన ప్రపంచంలో నిదర్శనాల రూపంలో మాత్రమే ముందుకు వస్తున్నాడు. ప్రపంచంలో ఒక వ్యక్తి సత్యబద్ధమైన నిదర్శనం ముందు తల వంచుతున్నాడంటే దాని భావం ఏమిటి? నిజానికి అతను దేవుని ముందు తల వంచుతున్నాడన్నమాట! ఇలాంటి శుభాత్ముల కొరకే పరలోకంలో స్వర్గలోకపు ఉద్యాన వనాలున్నాయి. దీనికి భిన్నంగా – ఎవడయినా సత్యబద్ధమయిన నిదర్శనాన్ని గుర్తించి దాని ముందు తలవంచకపోతే వాడు యదార్థానికి దేవుని ముందు మోకరిల్లడంలేదన్నమాట. ఇలాంటి వారే తిరుగుబాటుదారులుగా, తల బిరుసులుగా ఖరారు చేయబడిన నరకాగ్నిలోకి పడవేయ బడతారు.

బలహీనుడైన మనిషి నుండి సత్యవంతమయిన పలుకువిని అవతలివాడు దాన్ని సమ్మతించడు. ఆ పలుకు వినకపోయినంత మాత్రాన తనకు కలిగే నష్టం ఏదీ లేదనుకుని నిక్షేపంగా ఉంటాడు. కాని తాను త్రోసిపుచ్చినది బలహీనుడైన ఒక మనిషి మాటను కాదని, సర్వోన్నతుడైన దేవుని మాటను తాను త్రోసి పుచ్చానన్న సత్యాన్ని అతను మరచిపోతాడు. ఒక విధంగా ఇది దైవాన్ని విస్మరించడమే. ఎవడయితే దైవాన్ని విస్మరిస్తాడో అతన్ని యావత్తు విశ్వవ్యవస్థ విస్మరిస్తుంది. ఆ పైన ఈ భూమ్యాకాశాలలో అతనికెలాంటి నిలకడా ఉండదు.

వాక్చాతుర్యం గలవారు అవాక్కయి దిక్కులు చూస్తూ ఉండిపోయే రోజు రానున్నది. ఈనాడు తమకొక ప్రాతిపదిక ఉందని తలపోసి సత్యాన్ని తృణీకరిస్తున్న వారంతా ఆనాడు నిలకడను కోల్పోతారు. నేడు ఇతరుల అండదండలు చూసుకుని విర్రవీగుతున్న వారు రేపు నిరాశ్రయులై, నిరాధారులై విలవిల్లాడుతారు.

# భ్రమ

మనిషి పరుల మనసు నొప్పించి తన సంతోషాల సౌధాన్ని నిర్మించుకుంటున్నాడు. వాడు తన ఇరుగు పొరుగు వారిని వేధిస్తున్నాడు, తనకు బహుదూరంగా ఉన్న వారి దృష్టిలో మంచిపేరు సంపాదించాలని యోచిస్తున్నాడు. వాడు తన వ్యక్తిగత విషయాలలో అన్యాయానికి పాల్పడుతూనే బయటి ప్రపంచంలో న్యాయం ధర్మాల ధ్వజాన్ని ఎత్తుకుంటున్నాడు. వాడు తనకు వ్యతిరేకంగా ఒక్క మాటనైనా వినడానికి సంసిద్ధుడై లేడుకాని పరులను ఇష్టమొచ్చినట్లు విమర్శించే హక్కు తనకుందని భావిస్తున్నాడు. వాడికి తన తప్పులు గురించిన ధ్యాసే లేదు. కాని ఇతరుల తప్పుల్ని ఎంచటంలో మాత్రం దిట్టగా ఉన్నాడు.

అయితే దైవానుగ్రహం లభించేది ఎవరికి?

తన సంబంధీకుల హక్కుల్ని నెరవేర్చే వ్యక్తికి! తన పొరుగువారు తన వల్ల బాధపడకుండా జాగ్రత్తపడే వానికి! తన కుటుంబీకుల వ్యవహారంలో న్యాయ బద్ధంగా మసలుకునే వ్యక్తికి! ఆత్మస్తుఇ బదులు దైవ ప్రీతి కొరకు పరితపించిన వానికి! స్వార్థం స్వప్రయోజనాలకు లొంగకుండా సత్యం, న్యాయం ప్రాతిపదికలపై ప్రజలతో వ్యవహారం చేసే వానికి! సత్యం తన స్వప్రయోజనానికి అనుకూలంగా లేకపోయినప్పటికీ దాని ముందు గౌరవభావంతో లొంగిపోయే వానికి! తనలోని అహాన్ని దైవానికి అప్పజెప్పి అణకువతో, వినమ్రతతో జీవించేవానికి! ఇలాంటి వారికే దేవుని కానుకలు లభిస్తాయి.

నరక నిప్పుల్లో దూకేవారు తాము అందమయిన పుష్పాలతో ఆడుకుంటున్నామని భావిస్తున్నారు. వాళ్ళు నరక బాటల్లో పరుగులు తీస్తూనే అతి త్వరలో తాము స్వర్గ వనాల్లో ప్రవేశించనున్నామని సంబరపడుతున్నారు. ఆహ్! తమ దగ్గర వట్టి భ్రమలు తప్ప మరో సామాగ్రి లేని పయన బృందం గురించి ఏమని చెప్పాలి?! దేవుని ఈ ప్రపంచంలో దేవుడు మెచ్చని లోకాన్ని సృష్టిస్తున్న జనుల పరిణామం గురించి ఏమని చెప్పేది?!

# ఎవరి సహవాసం?

దేవుని విశ్వసనీయులైన దాసులకు సలహాదారులుగా దైవదూతలుంటారు. కాగా; దేవునిపై తిరుగుబాటు చేసిన దాసులకు సలహాదారుగా షైతాన్ ఉంటాడు. తన మాటలో చేతలలోనూ, తన వ్యవహారాలలోనూ ఒక వ్యక్తి అవలంభిస్తున్న వైఖరినిబట్టి అతను షైతాన్‌ను సలహాదారుగా స్వీకరించాడో లేక దైవదూతల సలహాలను పాటిస్తున్నాడో ఇట్టే ఊహించవచ్చు.

ఎవరయితే విభేదాలుతలెత్తిన సమయంలో సమయతం వినమ్రతను పాటిస్తాడో, సత్యం ముందుకు వచ్చిన తరువాత దాని ముందు తలవంచేస్తాడో, అతను దైవదూతల సహవాసి అని గ్రహించాలి. దైవదూతలను తన సలహాదారులుగా చేసుకునే సద్బుద్ధి తనకు లభించిందని ఆ వ్యక్తి తన ఆచరణల ద్వారా నిరూపిస్తున్నాడన్న మాట. ఎందుకంటే – దైవదూతల లక్షణాలలో ఒకటి ఏమిటంటే వారు అహంకారులై ఉండరు. ఎలాంటి సంశయానికి ఆస్కారమివ్వకుండా వారు సత్యాన్ని అంగీకరిస్తారు.

తద్భిన్నంగా – ఎవరయితే విభేద సమయంలో అన్యాయానికి, అధర్మానికి దిగివస్తారో, దురహంకారపూరితమయిన విధానాలకు ఒడిగడతారో వారు షైతాన్ సహచరులని తమ క్రియల ద్వారా నిరూపిస్తున్నారన్నమాట! వారు షైతాన్‌ను తమ సలహాదారులుగా చేసుకున్నారు. ఎందుకంటే అహంకారం, తల బిరుసుతనాలే షైతాన్ గుణగణాలని ఖుర్ఆన్ చెబుతోంది.

యదార్థమేమంటే మరణం మరియు పరలోక వ్యవహారాల గురించిన జ్ఞానం లేకపోవటం వల్లనే మనుషులు అన్యాయం అక్రమాలకు పూనుకుంటూ ఉంటారు. అత్యంత ఆందోళనకరమయిన ఆ మహాదినం తమను వెంటాడుతూ వస్తోందన్న సత్యమే గనక ప్రజలకు అర్థమయినట్లయితే నడిచే వారి కాళ్లు ఆగిపోతాయి. వారి మాటలు తడబడతాయి. కుంటి సాకుతో చెప్పే బదులు, తప్పుడు అర్థాలను ఆపాదించే బదులు వారు తక్షణం తమ తప్పులను ఒప్పుకుంటారు.

# దేవుడు సాక్షాత్కరించినప్పుడు

ఒక వ్యక్తి దైవాన్ని పొందినపుడు, దేవుడు తనను, సువిశాలమయిన ఈ జగత్తును కాకతాళీయంగానే పుట్టించలేదన్న యదార్థాన్ని కూడా గ్రహిస్తాడు. జగతిని సృష్టించిన వారు, దాన్ని నడిపేవాడు అత్యంత శక్తిమంతుడు మరియు సర్వజ్ఞాని అయినపుడు ఇంతటి సువిశాల కర్మాగారం ఊరకే నిశ్శబ్ధంగా నిలబడి ఉండటమన్నది అసంభవం, అర్థం లేని విషయం.

కాబట్టి మనిషి ఒక నమ్మకానికి, దృఢ నిర్ణయానికి వస్తాడు. అదేమిటంటే; ఒక రోజు తప్పకుండా వస్తుంది. ఆ రోజున దేవుడు ప్రజలందరి ముందు తేజరిల్లుతాడు. ప్రస్తుతం సంఘటనల వెనుక సూత్రధారిగా ఉన్న ప్రభువు ఆనాడు కళ్ల ఎదుటే ప్రదర్శ్యమవుతాడు. ఆ ప్రస్ఫుటు మవటమన్నది సాధారణ విషయమై ఉండదు. చీకటి నుండి వెలుతురు చీల్చుకు వచ్చినట్లు... అది సామాన్య సంఘటన అయి ఉండదు. సచేతనుడు, శక్తివంతుడైన ప్రభువు యొక్క ప్రభావనం అది! ఆ ప్రభవనం విశ్వమంతటి కొరకు న్యాయస్థానంగా పరిణమిస్తుంది. దేవుడు ప్రస్ఫుటమవగానే తలబిరుసులైన మనుషులంతా దివ్యలోకంలో పనికిమాలిన వారైపోతారు. వారు ఆనాడు ఈగకన్నా, దోమ కన్నా అల్పులైపోతారు. కాగా; మరోవైపు ఆయన యొక్క విశ్వసనీయులైన దాసులు గౌరవప్రదమైన స్థానాన్ని పొందుతారు.

దేవుడు అగోచరంగా ఉండేసరికి తలబిరుసులైన దాసులు ఆటపాటలకు అవకాశం దొరికిందని తలపోసి కాలాన్ని అవకాశాన్ని దుర్వినియోగం చేశారు. కాగా; దేవుడు ప్రత్యక్షమైన తరువాత భయభక్తులు గల దాసులు గౌరవప్రదమైన స్థానానికి నోచుకున్నారు. తీర్పు దినపు యజమాని ఆచరణలను బట్టి తీర్పు ఇచ్చేవాడు. ఆ తరువాత క్రొత్త ప్రపంచం – శాశ్వత ప్రపంచం, అత్యున్నతమయిన ప్రపంచం – మొదలవుతుంది. తలబిరుసులు అక్కడ శాశ్వతమయిన నరకంలో పడవేయబడతారు. విశ్వసనీయులైన దాసులు సకల సుఖాలకు నిలయమైన స్వర్గంలో జీవించసాగుతారు.

# మృత్యువు నేర్పే పాఠం

మనిషి బ్రతకాలనుకుంటాడు. కాని అతని కోరిక నెరవేరదు. ఈ ప్రపంచంలో తన కొరకు ఆత్రుతతో ఎదురు చూస్తున్నది మృత్యువేనని అతనో శీఘ్రంగానే తెలుసుకుంటాడు. ఎంతో శ్రమపడి తాను ప్రగతి శిఖరాలను అధిరోహిస్తున్న తరుణంలో మృత్యువు అతనికి – అతని విజయాలకు మధ్య అడ్డుతెరగా నిలుస్తుంది. మనిషి దాని ముందు అశక్తుడైపోతాడు. ఏ లోకం కొరకు ఇంత వరకు ఎలాంటి సాధన సంపత్తులనో సమకూర్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.

మనిషి తన ఔన్నత్యపు మేడను నిర్మిస్తాడు. కాని మృత్యువు తుఫాను దాన్ని తుత్తునియలుగా చేసి మనిషికి ఈ లోకంలో ఎటువంటి శక్తిలేదని పాఠం నేర్పుతుంది. తాను తనకే యజమానినని మనిషి అంటాడు. కాని విధి అతన్ని వంచించి నీకు నువ్వే యజమానివి కావు, నీ యజమాని మరొకడున్నాడు అని చెబుతుంది. మనిషి ప్రస్తుత ప్రపంచంలో తన ఆశల సౌధాన్ని నిర్మించాలని, తన ఆకాంక్షల నందనవనాన్ని పెంచాలని అభిలషిస్తాడు. కాని మరణం అతని పథకాన్ని నాశనం చేసివేసి మరో ప్రపంచాన్ని అన్వేషించు, ప్రస్తుత ప్రపంచంలో నీ కోరికలు నెరవేరటం సంభవం కాదు అని హితవు గరపుతుంది.

మన ఈ జీవిత పాఠశాలలో మరణమే అన్నిటికన్నా ప్రధాన అధ్యాపకురాలు. మరణం మనిషికి ఆలోచింపజేస్తుంది. మనం మన ఈ జీవితం కేవలం తాత్కాలికమని మృత్యువు మనకు చెబుతుంది. మన ఆకాంక్షలన్నీ నెరవేరే స్థలం ఈ ప్రపంచంకాదని కూడా అది చెబుతుంది. మృత్యువు మనకు జీవిత విధానాన్ని నేర్పుతుంది. నిజమైన శ్రేయోసాఫల్యాలకు పొందడానికి ఏం చేయాలో అది మనకు బోధిస్తుంది.

# కుహనా ప్రతిష్ఠ

ఒక వ్యక్తి ప్రాపంచిక జీవితంలో కీర్తి ప్రతిష్ఠలను అర్జిస్తే తన పారలౌకిక జీవితం కూడా అలాగే సుఖవంతంగా ఉంటుందని, పరలోకంలో కూడా తనకు ఉన్నతస్థానాలు ప్రాప్తిస్తాయని భ్రమిస్తాడు. నిజానికి ఈ రెంటి మధ్య ఎలాంటి పోలిక లేదు.

ప్రాపంచిక బడాయి బడాయి కాదు. అది కేవలం పరీక్షించే నిమిత్తమే ఇవ్వబడుతుంది. ఒకరికి మంచి స్థితి ప్రాప్తమవుతుంది. ఇంకొకరు కఠిన పరిస్థితులకులోను చేయబడతారు. రెండూ పరీక్షించే నిమిత్తమే. ఇవి మనిషిని పరీక్షించే ప్రశ్నాపత్రాలు మాత్రమే.

పరుల సమక్షంలో మీకు ఏదయినా పురస్కారం లభిస్తే మీరు పరులకు మీ కన్నా అల్పులుగా భావించకండి. ఎందుకంటే గొప్పవారు, చిన్నవారు – లెల్లరూ ఎట్టకేలకు సమానమైపోవలసిన వారే. మృత్యువు అందరినీ ఒకే స్థాయికి చేరుస్తుంది. ఆ తరువాత – దేవుడు ఎవరిని పెద్ద వారుగా ఖరారుచేస్తే వారే పెద్దవారు. దేవుడు ఎవరిని చిన్నవారుగా నిలబెడతాడో వారే చిన్నవారు.

ప్రపంచం పరీక్షాలయం. ఇక్కడ మనిషి సత్యం యొక్క దొంగ ముసుగు వేసుకుని తనను ఉన్నత స్థానంలో కూర్చోబెట్టుకోగలడు. అయితే ఈ బూటకపు ముసుగు తొలగిపోయి మనిషి నిజస్వరూపం బయటపడే సమయం శీఘ్రంలోనే రానున్నది. ఆ సమయంలో ఎందరో గౌరవనీయులు పరాభవపు గోతుల్లో పడి ఉండగా కనిపిస్తారు. ఎందరో ధర్మ ప్రియులు, మానవతా వాదపు ధ్వజమెత్తుకున్న వారు దానవులుగా ఖరారవుతారు. వీరులుగా శూరులుగా చెలామణి అయ్యే వారెందరో పిరికిపందులుగా నిలబడి ఉంటారు. సత్యం కోసం ప్రాణాలైన అర్పిస్తామని ఎలికే వారెందరో ఆనాడు సత్యంతో సంబంధమే లేని బూటకపు మనుషులుగా నిలబడి ఉంటారు.

# అన్నిటికన్నా గొప్ప అశక్తత

పేదవాడు తన వద్ద అందమైన ఇల్లు లేనందుకు అసూయ చెందుతాడు. ఎవరిని చూసి అతను ఈర్ష్య చెందుతున్నాడో ఆ ధనవంతుల స్థితి కూడా ఎంతో భిన్నంగా లేదు. ఒక పేదవాడి దగ్గర డబ్బులేని కారణంగా అతనికెదురయ్యే సమస్యలకన్నా ఒక ధనికుడి వద్ద డబ్బున్న కారణంగా ఎదురయ్యే సమస్యలు ఎక్కువ కావచ్చు. సమాజంలో గొప్పవాడుగా చెలామణి అవుతున్న మనిషి చుట్టూ ఎందరో మనుషులు గుమిగూడి ఉంటారు. చూసే వారికి అతని జీవితం సంతోషదాయకంగా కనిపిస్తుంది. కాని లోలోపలి నుండి అతనికి ఎంత ఆందోళన ఉందో ఎవరికీ అర్థం కాదు. రాత్రిపూట నిద్ర మాత్ర మింగనిదే అతనికి నిద్ర పట్టదు. ఈ ప్రపంచంలో ప్రతి మనిషీ దుఃఖితుడై ఉన్నాడు. కాకపోతే ఒక్కొక్కరి పరిస్థితి ఒక్కో విధంగా ఉంటుంది.

ఒకతను తన దగ్గర సంతోషాల ఖజానాను ప్రోగుచేసుకున్నాడనుకోండి, అదైనా ప్రొద్దున్నుంచి సాయంత్రం వరకు. ఆ పిదప మృత్యుదూత నిర్దాక్షిణ్యంగా ఏ తెంచుతారు. చాలా తీవ్రంగా కబళిస్తాడు. అతని సిరిసంపదలుగాని, అతని అంగరక్షకులు ఆ సమయంలో అతన్ని రక్షించలేదు. కాలి నడకనపోయే ఒక మనిషిని మృత్యువు ఎలా కబళిస్తుందో అలాగే విమానాలలో విహరించే మనిషిని కూడా కబళిస్తుంది. ఒక పూరి గుడిసెలో అది ఎలా జొరబడుతుందో అలాగే పతిష్ఠమయిన రాజు ప్రాసాదాల్లోకి కూడా దిగ్విజయంగా ప్రవేశించ గలుగుతుంది. మనిషి విజయంలో అన్నిటికన్నా గొప్ప నిస్సహాయత ఏదంటే అది మరణమే.

"నేటి" ని అధిగమించి ఆలోచించాలని జీవితపు అవతలి గట్టున ఉన్న ప్రదేశంలో విజయాన్ని అన్వేషించాలని, మృత్యువు నుండి ఈ పాఠం నేర్చుకున్న వాడే విజేత అని మరణం మనిషికి జ్ఞాపకం చేస్తుంది. ఏ వ్యక్తయితే ఈ గుణ పాఠాన్ని గడపడో అతని సుఖసంతోషాల దీపం అతి త్వరలోనే ఆరిపోతుంది. తాను దుర్భరమయిన చీకటిలో తచ్చాడుతున్నానని గ్రహిస్తాడు. అక్కడ ఎన్నో ఎదురుదెబ్బలు తింటాడు. ఆ చీకటి లోయల్లో నుండి ఎప్పుడో బయటపడలేనన్న సత్యాన్ని కూడా అతను గుర్తిస్తాడు.

# జీవన యాత్ర

ప్రతి మనిషీ ఆశల, ఆకాంక్షల ఓ అందాల లోకాన్ని తన మనసులో పెట్టుకున్నాడు. తాను తన ఆశలలోకం వైపుకు పురోగమిస్తున్నానని మనిషి అనుకుంటాడు. తాను తన కలల పంట వైపుకు సాగిపోతున్నానని ఊహించుకుంటాడు. అయితే అతనుపోతున్నది ఆశల లోకం వైపుకు కాదని దేవుని లోకం వైపుకు మాత్రమే పయనిస్తున్నాడని, అతను ప్రాపంచిక గమ్యం బదులు పార లౌకిక గమ్యం వైపుకే సాగిపోతున్నాడని మృత్యువు వచ్చి మరీ చెబుతుంది. మనిషి ఎక్కడికి వెళుతున్నాడు? ఎక్కడికి చేరుకుంటున్నాడు? కాని ఎవరికీ ఈ సంగతి తెలియటం లేదు.

మనిషి తన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై తన సర్వస్వాన్ని ధారబోస్తాడు. అయితే తన పిల్లల భవిష్యత్తును చూసి మురిసిపోక ముందే, తనే స్వయంగా తన భవిష్యత్తు వైపుకు సాగిపోతాడు. దానికోసం తనేమీ సమకూర్చుకుని ఉండడు. అయినా వెళ్ళిపోక తప్పదు. మనిషి తన ఆరామం కొరకు ఒక ఇల్లు నిర్మిస్తాడు. అయితే తన కిష్టమయిన ఇంట్లో హాయిగా విశ్రమించికముందే మృత్యువు అతనికి – అతని ఇంటికి అడ్డుపడుతుంది. మనిషి సంపాదిస్తాడు – త్వరలోనే కీర్తి శిఖరాలను చుంబించబోతున్నానని తలపోస్తాడు. అయితే రాబోయే ఆ రోజు నిరీక్షిస్తున్నది ఇతని కీర్తి శిఖరాల కొరకు కాదని, వణుకు పుట్టించే సమాధిలో చేర్చడానికని అతనికి త్వరలోనే తెలిసిపోతుంది.

మనిషి తన తాత్కాలిక సుఖ భాగాన్ని వదలుకోవటానికి సంసిద్ధమవడు. అందుచేత అతను సుస్పష్టమయిన యదార్థాలను అంగీకరించడానికి సిద్ధపడడు. తన తాత్కాలిక సుఖ విలాసమే తన పాలిట శాశ్వితమయిన యాతనగా పరిణమించ బోతుందని అతనికి తెలిస్తే అతని జీవితంలో అనూహ్యమయిన మార్పు వస్తుంది.

# విచిత్రమైన కోల్పాటు

ప్రజలు దేనికొరకు అదుర్దాపడుతున్నారు – తిండి, బట్ట, ఇల్లు, ధనం, గౌరవం మరియు ఆనందభరితమయిన జీవితం కోసమే. ప్రతి వ్యక్తీ తన శక్తియుక్తులన్నింటినీ వీటిని పొందడానికే ధారబోస్తున్నాడు. ప్రజల ధ్యాసంతా ఈ వస్తువులపైనే ఉంది. అవి ప్రాప్తిస్తే వారు ఆనందిస్తారు. ప్రాప్తించకపోతే అసంతృప్తి చెందుతారు.

అయితే ఈ సంతోషాలు ప్రస్తుత ప్రపంచంలో మనిషి అదృష్టంలో లేవని మృత్యు సంఘటన చెబుతుంది. ఒకవేళ ఒకవ్యక్తి ఆ సంతోషాలన్నింటినీ ఈ లోకంలో పొందినా అతి తక్కువ వ్యవధి కొరకే – తాత్కాలికంగానే – పొందుతాడు. అంచులకు చేరుతుండగానే మరణ గంట మ్రోగుతుంది. అకస్మాత్తుగా అది అతని పురోభివృద్ధిని మిధ్యగా చేసి వేస్తుంది.

పరిస్థితుల ఈ స్వరూపంల చాటి చెప్పేదేమిటంటే ప్రస్తుత ప్రపంచం ఈ వస్తువులను పొందే సిసలయిన స్థలం కాదు. వాటిని పొందే నిజమయిన స్థలం మరణానంతరం వచ్చే ప్రపంచంలోనే ఉంది. అక్కడ మనిషి కలకాలం ఉండవలసి ఉంది. ప్రజలు తమ శక్తి సామర్థ్యాలన్నింటినీ ప్రాపంచిక భవిష్యత్తును తీర్చిదిద్దుకునే నిమిత్తమే వెచ్చిస్తున్నాడు. పరలోక భవిష్యత్తును గురించిన చితన ఎవరికీ లేదు. ప్రస్తుత తాత్కాలిక ప్రపంచంలో మనుషులు ఏ వస్తువు కొరకు అన్నిటికన్నా ఎక్కువగా ఎగబడుతున్నారో దాని మూలంగానే వారు జీవితం యొక్క తదనంతరం దశకు సంబంధించి అన్నిటికన్నా ఎక్కువగా పరధ్యానానికి లోనై ఉన్నారు.

మనిషి ఏ వస్తువును అన్నిటికన్నా అధికంగా పొందాలో దాన్నే పోగొట్టుకుంటున్నాడు. ఈ కోల్పోవటం కూడా ఎంత విచిత్రమైనది.

# దేవుని నీడ

తాము ఆచరణ పేరిట ఏదైతే చేస్తూ ఉన్నారో అదంతా క్రియాశూన్యత అని తెలిసినవేళ ప్రజల స్థితి ఏమౌను? ప్రజలు తమను గొప్పవాళ్ళుగా ఊహించుకుని గర్విస్తున్నారు. నిజానికి వాళ్ళు దేవుని ఈ ప్రపంచంలో తమను వినమ్రులుగా మలచుకుని గర్వపడాల్సింది. తాము చేసిన తప్పులను తెలుసుకుని దిద్దుబాటుకు ప్రయత్నిస్తే అది వారి విజయం అయి ఉండేది. దైవ స్తోత్రానికి ఉపయోగిస్తారన్న ఉద్దేశ్యంతో వారికి నోరు ఇవ్వబడింది. కాని వారు తమ నోటిని తోటి మానవుల భజన కొరకే ఉపయోగించారు. తమలోకి భక్తీ భావాన్ని, ప్రేమ భవాన్ని దైవానికి అంకితం చేస్తారనే ఉద్దేశ్యంతో వారికి ఆ గుణాలు వొసగటం జరిగింది. కాని వారు ఇతరత్రా వాటిని తమ భక్తీ ప్రవత్తులకై కేంద్రీకరించుకున్నారు. ధనాన్ని, సంపదను ప్రోగుచేయుటయే గొప్ప కార్యం అని వారు తలపోశారు. నిజానికి వారు తమ సిరిసంపదలను దైవమార్గంలో వెచ్చించి ఉంటే అది వారి పాలిట వరప్రసాదం అయి ఉండేది. వారు బలహీనులను, నిరాధారులను ఆదరించి ఉంటే ఘనకార్యం అయి ఉండేది. అయితే బలహీనులను ఉపేక్షించి బలవంతులనే ఆదరించారు. అర్థవంతమయిన మౌన సాగరంలో ఇది ఉంటే వారి కొరకు మేలు జరిగి ఉండేది, కాని వారులెల్లప్పుడూ గలాటా చేయటంలో, అర్థంలేని ఆందోళనలకు పూనుకోవటంతోనే పొద్దుపుచ్చారు. వారు ఆత్మ పరిశీలన చేసుకుని ఉంటే బాగుపడే వారేమో. కాని వారెల్లప్పుడూ ఇతరుల తప్పుల్ని ఎంచటంలోనే నిమగ్నులై ఉన్నారు.

ప్రతి మనిషీ తన ఊహల లోకాన్ని నిర్మించుకున్నాడు. తనను ఆలోకంలో ఊహించుకుని సంతృస్తుడవుతున్నాడు. అయితే ప్రళయం ఈ ఊహాజగత్తును తునాతునకలు చేసి వేస్తుంది. దేవుని గృహంలో శరణు వేడని వాడే ఆనాడు సురక్షితంగా ఉండగలడు.

# సమాధి ద్వారం

సమాధి మరో జీవితానికి ద్వారం వంటిది. ఈ మనిషి నేటి ప్రపంచం నుండి బయలుదేరి రేపటి ప్రపంచంలోకి ఈ ద్వారం గుండానే ప్రవేశిస్తాడు. మనలో నేడు సమాధికి ఈ దరిన ఉన్న ప్రతి వ్యక్తీ రేపు తనను సమాధికి ఆ దరిన ఉన్నట్టు కనుగొంటాడు. బ్రతికి ఉన్న ప్రతి ఒక్కరూ మృత్యువు ముందు ఓడిపోనున్నారు. ఆ సమయంలో వారిని ఓటమి నుండి కాపాడే వారెవరూ ఉండరు. అయితే అన్నిటికన్నా గొప్పదైన ఈ యదార్థాన్ని మానవుడు అన్నిటికన్నా ఎక్కువగా విస్మరించాడు.

ఒక వ్యక్తి కొరకు సమాధి ద్వారం తెరువబడటం, తరువాత మూసివేయబడటం మనలో ప్రతి ఒక్కరూ గమనిస్తూనే ఉన్నారు. అయితే స్వయంగా తమ కొరకు కూడా ఈ ద్వారం ఏదో ఒక రోజు తెరువబడి శాశ్వితంగా మూసుకుంటుందన్న సత్యాన్ని మనలో చాలాకొద్ది మంది మాత్రమే గ్రహిస్తారు.

మనిషిలోని ఈ భావనలు కూడా ఎంత విచిత్రమైనవి! వాడు ఇతరులను ప్రతిరోజూ చనిపోవటం చూస్తుంటాడు. అయినా వాడు ఎలా నిక్షేపంగా జీవిస్తూ ఉంటాడంటే, తనకు ఎప్పుడూ అంతంలేనట్లే ఉంటుంది వాడి ధోరణి. ప్రజల ఒక్కొక్కరై దేవుని న్యాయస్థానంలో హాజరు కొరకు పిలువబడుతుండటాన్ని అనుదినం వాడు చూస్తూనే ఉంటాడు. అయితే దేవుని దర్బారులోకి తనకెన్నడూ పిలుపు రాబోదన్నట్లే నిశ్చింతగా తిరుగుతుంటారు.

మనలో ప్రతి ఒక్కడూ జీవితం కన్నా మరణానికి చేరువలో ఉన్నాడు. ఈ భావన జాగృతమయిన నాడు మనిషి తన మరణాన్ని తన మరణంగానే భావిస్తాడు. ఇతరుల శవపేటిక కనబడినప్పుడల్లా ప్రజలకు తమ శవపేటికను మోసుకుపోతున్నట్లే అనిపిస్తుంది.

# మరణం తథ్యం

బ్రతికున్న ప్రతి మనిషీ ఏదో ఒకనాడు మరణిస్తాడు. చూస్తున్న ప్రతి మనిషికీ కళ్ళు మూతబడే రోజు వస్తుంది. మాట్లాడే ప్రతివ్యక్తి నోరూ శాశ్వితంగా మూసుకునే ఘడియ వచ్చి తీరుతుంది. ప్రతి మనిషీ మరణ ద్వారంపై నిలబెట్టబడే రోజు రానున్నది. ఆ సమయంలో అతని వెనుక ప్రపంచం ఉంటుంది. అతని ముందర పరలోకం ఉంటుంది. ఎన్నటికీ తిరగిరాని లోకాన్ని అతను వదలుతూ, ఎన్నటికీ బయటపడలేని లోకంలోకి ప్రవేశిస్తూ ఉంటాడు. అతను తన ఆచరణా స్థానం నుండి తొలగించబడి ఆచరణ యొక్క శాశ్వతమయిన ప్రతిఫలాన్ని అనుభవించే స్థలంలో పడవేయబడతాడు.

మనం జీవితం కన్నా మరణానికి చేరువలో ఉన్నాము. తాము బ్రతికున్నామని ప్రజలు భావిస్తారు. కాని చూడబోతే వారు మరణానికి సమీపించి ఉంటారు. ముహూర్తం తెలియని ఆ మరణం అనుక్షణం వస్తూనే ఉంటుంది. అటువంటి మరణం 'రానున్నది' అని అనటం కన్నా 'వచ్చేసింది' అని అనటం సబబు.

ప్రతి మనిషీ జీవితం నుండి మరణం వైపుకు పయనిస్తూ ఉన్నాడు. ఒకడి ప్రయాణం ప్రపంచం కొరకైతే ఇంకొకడి పయనం పరలోకం కొరకు. ఒకడు ప్రత్యక్ష వస్తువుల్ని పొందే తాపత్రయంతో జీవిస్తున్నాడు. ఇంకొకడు అగోచర వస్తువుల కోసం సాధన చేస్తున్నాడు. ప్రస్తుత ప్రపంచంలో ఇవి రెండూ పైకి ఒకటిగానే కనిపిస్తాయి. కాని మరణానంతరం రాబోయే గమ్యం దృష్ట్యా రెంటి పరిస్థితి సమానం కాజాలదు. ఎవరయితే దైవం మరియు పరలోక దృష్టితో జీవిస్తున్నా అతను, తనను రక్షించుకుంటున్నాడు. మరెవరయితే ప్రాపంచిక బాటలో పాలు, మనో వాంఛల పరిపూర్తికై జీవిస్తున్నాడో వినాశనాన్ని కొని తెచ్చుకుంటున్నాడు.

# అంతిమ ఘడియ

ప్రతి మనిషి కొరకూ అతని అంతిమ ఘడియ నిర్ధారితమై ఉంది. ఒకరు నిద్రిస్తుండగా అది దాపురిస్తుంది. ఒకరు దారినపోతూ పట్టుబడతాడు. వేరొకడు వ్యాధిగ్రస్తుడై పడకపై తనువు చాలిస్తాడు. ఆ ఘడియ అందరిపైనా రానున్నది. ఒకరి విషయంలో ఒక రూపంతో వస్తే మరొకరి విషయంలో మరొక రూపంతో వస్తుంది.

మృత్యు సంఘటన కూడా ఎంత విచిత్రమైనది! వెలుగొందుతూ ఉండే ఒక జీవితం అకస్మాత్తుగా ఆరిపోతుంది. చిరు నవ్వులు చిందించే ఒకనకు మోము ఉన్నట్టుండి వాడిపోతుంది. ఆఖరికి అతను మట్టికన్నా అల్పుడైపోతాడు. ఆశలు, ఆకాంక్షలతో నిండిన ఒక ఆత్మ అమాంతం తన స్థానం నుంచి తొలగించబడి దాని ఆశలు, ఆకాంక్షలన్నీ అర్థరహితమైనవని తెలియజేయ బడుతుంది.

జీవితం ఎంత అర్థవంతమైనది! కాని అతని గమ్యం అతన్ని ఎంత అర్థరహితం చేసి వేసింది! మనిషి బాహ్యంలో ఎంత స్వతంత్రుడుగా కానవస్తున్నాడు? కాని మరణం ముందు ఎలా అశక్తుడుగా కనిపిస్తున్నాడు. మనిషి తన ఆశలు ఆకాంక్షలను ఎంత ప్రియతమంగా భావిస్తాడు! అయితే దైవ నిర్ణయం అతని ఆశల పల్లకిని ఎంత నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తుంది!

మనిషి కేవలం మృత్యువును జ్ఞాపకముంచుకుంటే చాలు – అతనెన్నడూ తలబిరుసుగా మారడు. ప్రతి మనిషి తన హద్దుల్లో ఉండటానికి మనసారా అంగీకరించాలి. అదే అతని అత్యుత్తమ జీవితం యొక్క ఏకైక రహస్యం. ఈ యదార్థాన్ని పదేపదే బోధిస్తూ ఉండే గొప్ప ఉపాధ్యాయినే మరణం.

ఎదుటి వారినెవరినీ అల్పులుగా చూడరాదని మరనం బోధిస్తూ ఉంటుంది. ఎందుకంటే తను అందరికన్నా అధముడుగా మారే రోజు తనపై రానున్నది. మనిషి ఎవరినీ అణచివేయరాదని మరణం గుర్తుచేస్తూ ఉంటుంది. ఎందుకంటే అతి త్వరలోనే అతను మణుగుల కొద్దీ మట్టి క్రింద అణచివేయబడి ఉంటాడు.

# రాబోయే రోజు

మరణం ఒక విధమైన అరెస్టు వారెంట్ వంటిది. అది వచ్చినపుడు దైవదూతలు మనిషిని పట్టుకెళ్ళి తమ యజమానికే అప్పజెబుతారు.

అరెస్టు చేయబడే ఆ రోజు ప్రతి వ్యక్తివైపూ శీఘ్రంగా పరుగెత్తుకుంటూ వస్తోంది. కాని ప్రజల పరిస్థితి ఎలా ఉందంటే వారు ఇతరుల అరెస్టు గురించైతే బాగా ఎరిగి ఉంటారు గాని తమ అరెస్టు గురించి వారేమీ తెలుసుకోగోరరు. వారు ఇతరులు పట్టుబడటం గురించి బాగా చర్చించుకుంటారు. కాని తమపై రాబోయే రోజును తలచుకోరు – దైవదూతలు తమను నిర్ణయంగా పట్టుకెళ్ళి విశ్వ ప్రభువు దర్బారులో హాజరుపరచే దృశ్యం వారి కళ్ళ ముందు మెదలదు.

మనిషి ఇతరుల లోపాలను క్షుణ్ణంగా స్టడీ చేస్తున్నాడు. నిజానికి తన యందలి లోపాలను కనుగొనే వాడే నిజమైన జ్ఞాని. మనిషి సాకులు చెప్పి తనను సురక్షితుడుగా భావిస్తున్నాడు. యదార్థానికి తన తప్పులను తెలుసుకున్నవాడే సురక్షితంగా ఉన్నాడు.

దేవుని పట్టుబడిన 'రోజు' రోజులన్నింటి కన్నా కఠినంగా ఉంటుంది. ఆ నిజ భావనే గనక మనిషిలో కలిగితే అతని జీవితమే మారిపోవాలి. అతను ఈ లోకంలో ఉంటూనే పరలోకావస్థలో చేరాలి. ఇతరులు మరణించిన తరువాత తూయబడే దేవుని త్రాసులో ఇప్పటి నుంచే ఇతను తనను తూచుకుంటూ ఉండాలి.

మనిషే గనక దేవుని పట్టుకు భయపడుతున్నట్లయితే ప్రతి పట్టును తన పట్టుగానే పరిగణించాలి. ఇతరుల చేతికి సంకెళ్ళు ఏసి ఉండటాన్ని చూస్తే తన చేతులకే సంకెళ్ళు వేసి దేవుని న్యాయస్థానంలోకి తీసుకుపో బడుతున్నట్లు అనిపించాలి.

# మృత్యు స్మరణ

నేడు ప్రజల దగ్గర అందమయిన పదజాలాలున్నాయి. వాటిని వారు అలసిపోకుండా ఉపయోగిస్తున్నారు. అయితే వారి పదజాలాలు కొల్లగొట్టబడే తరుణం ఆసన్నం కానున్నది. అక్కడ వారి మాటల్ని వినేవాడెవడూ ఉండడు. వారి ఉపన్యాసాలను సేకరించి ప్రచారించే పత్రిక ఏదీ అక్కడుండదు. వారి భాషణలను ప్రతిధ్వనింప జేసే మైకులు అక్కడ ఉండవు. వారి ఆశల సౌధం అక్కడ కూలిపోయి ఉంటుంది. అసూయతో, నిరాశతో వారు నలువైపులా దిక్కులు చూస్తూ ఉండిపోతారు ఏమి చేయగల స్థితిలో ఉండరు.

మనిషే గనక మృత్యువును స్మరించుకుంటు ఉన్నట్లయితే ఈ ప్రపంచంలో అతని ప్రయత్నాలు ఎన్నో అర్థరహితంగా కనిపిస్తాయి. ఏ ఏ పనుల కోసం అతను అన్యాయం అక్రమాలకు పూనుకుని నరకాగ్ని ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటాడో అవన్నీ బూటకంగా కనిపిస్తాయతనికి. ఏ సొమ్మునయితే తన స్వంత మనుకుంటాడో దాన్నతను ఉపయోగించకముందే మరణం వచ్చేస్తుంది. తను సంపాదించిన సొమ్మునుండి అతన్ని శాశ్వతంగా వేరుపరుస్తుంది. మనిషే గనక ఈ యదార్థాన్ని జ్ఞాపకముంచుకుంటే సిరిసంపదల వెనుక ఎన్నడూ పిచ్చివాడై తిరగడు. మనిషికి ఒకడిపై ద్వేషం కలుగుతుంది. అతన్ని తుదముట్టించాలని కంకణం కట్టుకుంటాడు. అయితే అతనా పథకాన్ని పూర్తిచేయకముందే మరణం అతనికి – అతని శత్రువుకీ మధ్య అడ్డు తెరగా నిలిచిపోతుంది. ఈ వాస్తవమే గనక మనిషి మనసులో నాటుకుపోయినట్లయితే అతనెన్నడూ ఎవరిపైనా వినాశకర చర్యకు పూనుకోడు.

రేపు కాలిపోనున్న ఇల్లును ఎవరూ కొనరు. మరికొద్ది సేపటిలోనే భూకంపం రానున్నదని తెలిసిన పట్టణంలో ఎవరూ నివాసమేర్పరచుకోరు. కాని విచిత్రమేమిటంటే మరణమనే భయంకరమయిన భూకంపం విషయంలో మాత్రం మనుషులు నిర్లక్ష్యం ప్రదర్శించి తప్పులు చేస్తున్నారు.

# కడు విచిత్రం ఈ పరధ్యానం

మనిషి ముసలి వాడవగానే క్రొత్త క్రొత్త పరిస్థితులను ఎదుర్కొంటాడు. జీవితం ఇప్పుడతనికి వ్యర్థంగా, అర్థరహితంగా గోచరిస్తూ ఉంటుంది. అనతి కాలంలోనే తాను అపరిచిత లోకానికి తరలిపోనున్నాననన్న సంగతి చూచాయగా తెలిసిపోతుంది. నిర్ణయాత్మకమయిన ఆ ఘడియలో తనకు ఆశా కిరణం ప్రసాదించగల వారెవరయినా ఉన్నారా అని ఆశగా చూస్తుంటాడు. అంతలోనే మృత్యువు అతన్ని వశపరచుకుంటుంది. అప్పటికింకా ఆ ముసలివాడు మరో లోకంలో తనకు అవసరమైన సామాగ్రిని సమకూర్చుకుని ఉండడు. మనిషి అన్నిరకాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల నుండి లాక్కోబడతారు. నిస్సహాయమైన అవస్థలోకి పడవేయబడతాడు.

ఈ మరణం ప్రతిమనిషిని వెంటాడుతోంది. బాల్యంలోనూ, యవ్వనంలోనూ మనిషి దాన్ని మరచిపోతుంటాడు. ఎట్టకేలకు విధి నిర్ణయానిదే పై చేయి అవుతుంది. వృద్ధాప్యంలో దేనికీ కొరిగాని సమయంలో మరణం దాపురిస్తుంది – అంధకారంలోకి తేవడం తప్ప మరేమీ చేయజాలని లోకంలోకి అతన్ని నెట్టివేస్తుంది.

మనిషి పగటి వెలుగులు – మరికొద్ది సేపట్లో రేజీకటి ఆవరించనున్నదనే ఉద్దేశ్యంతో – తన భావికార్యక్రమాన్ని రూపొందించుకుంటాడు. కొన్ని గంటల అనంతరం ఉషోదయం కిరణాలను చూడగలనన్న దృఢ నమ్మకంతో రాత్రిపూట నిద్రిస్తాడు. అయితే పరలోక ప్రపంచం గురించి ఎవరికీ తెలియదు. పగటి పూట బాటసారి రాత్రిని చూడగలిగినట్లు రాబోయే మృత్యువును ఊహించగలిగే వాడెవడూ లేరు. ఇకపోతే; ఏదిలోకంలో తామెలాగూ నరక యాతనకు గురికానున్నామని తెలుసుకున్న వారి పరిస్థితి మరింత దుర్భరంగా ఉంటుంది. మరణమైనా, నరకమయినా పరులకే గాని తనకు కాదన్నట్లు ప్రతి మనిషీ నిక్షపంగా బ్రతుకుతున్నాడు.

# మనిషి ఒంటరివాడు

ప్రతి మనిషీ ఒంటరివాడని మృత్యువు నిరూపిస్తుంది. ప్రపంచంలో మనిషి ఇతరులతో కలిసి మెలిసి ఉంటాడు. ప్రతి మనిషీ ఒక కుటుంబంలో చేరి ఉంటాడు. ప్రతి మనిషీ ఏదో ఒక సంఘంతో, సముదాయంతో సంబంధం ఏర్పరచుకుని ఉంటాడు.

కాని మృత్యువు అత్యంత నిర్దయతో మనిషిని అన్నిటి నుండీ విడదీస్తుంది. అతని సహవాసుల నుండి అతన్ని వేరుపరచి ఒంటరి వానిగా నిలబెడుతుంది. మనిషి ఒంటరివాడన్న సత్యాన్ని మృత్యువు గుర్తుచేస్తుంది. ఎవరూ అతని సహవాసులు, సహాయకులు కారని చెబుతుంది.

ప్రతిరోజూ, ప్రతి చోటా ఈ సంఘటన సంభవిస్తూనే ఉంటుంది. ఒక మనిషి తన కుటుంబాల, తన వర్గ ప్రజల మధ్య జీవిస్తున్న సంగతిని మనిషి గమనిస్తూనే ఉంటాడు. అంతలోనే అతన్ని మృత్యువు కబళించింది. అది అతన్ని ఒక గోతిలోకి గొనిపోయింది. అక్కడ ఎవరూ అతనికి తోడు లేరు. ఎంత విచిత్రమైనది, మరెంత తీవ్రమయినది ఈ పరిణామం! కాని ఈ ప్రయోగాన్ని చూచి పాఠంగరిపే వారెవరూ లేరు.

ప్రపంచ జీవితంలోనయితే – ప్రతిసారి ఎందరో సహచరులు అతని సహాయం కోసం ముందుకు వచ్చేవారు. కాని మరణానంతరం జీవితంలో ఒంటరిగా తన సమాధిని వసింపజేస్తున్నాడు. సమాధి దూతలను ఒంటరిగా ఎదుర్కొనవలసి వస్తోంది. తన ముందుగాని, వెనుకగాని, రక్షకులు ఎవరును లేని స్థితిలో – ఒంటరిగా – దైవ సమక్షంలో హాజరవుతాడు.

మనిషి తనను సర్వ కలవానిగా ఊహించుకుంటాడు. కాని అతను ఏమీలేనివాడు. ఈ వాస్తవాన్ని అతనికి పూర్తిగా అర్థమయ్యేట్లు విడమరచి చెప్పడానికే మరణం వస్తుంది.

# పరలోక తుఫాను

మన ప్రస్తుత ప్రపంచానికి – పరలోకానికి మధ్య మృత్యువు అనే అనిశ్చిత గోడ నిలబడి ఉంది. ఈ గోడను మృత్యువు కూల్చివేస్తుందని, ఆ తరువాత పరలోకపు కఠోర వాస్తవాలు ఉధృతమయిన వరదలా మనపై విరుచుకు పడతాయన్న భయం అనుక్షణం ఉంటుంది. ఆ సమయంలో ఏ శక్తి, ఏ వాక్చాతుర్యం ఎంతకీ పనికిరాదు. మనిషి నిస్సహాయుడై తన స్వామి సన్నిధి నిలబడి ఉంటాడు. ప్రాపంచిక పటాటోపాలలో మునిగిపోయి ఉపదేశం పట్ల కించిత్ శ్రద్ధ కూడా చూపని వారంతా శాశ్వతమయిన నరకలో పడవేయ బడతారు. కాగా, విశ్వ ప్రభువు సమక్షంలో హాజరై లెక్క ఇవ్వకముందే తన లెక్కను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుని తప్పులను సరిదిద్దుకుంటూ ఉండేవాడు మాత్రమే ఆ రోజు రక్షించబడతాడు.

రానున్న రోజును విస్మరించినవాడే అందరికన్నా ఎక్కువ ప్రమత్తుడు. అతని ప్రమత్తత అతన్ని ఎంతకీ కాపాడదు. ప్రపంచిక కారకాలనే తన సర్వస్వంగా పరిగణించి వాటిని పట్టుకు వేలాడే వాడే అందరికన్నా ఎక్కువ నిరాశ్రయుడు. ప్రపంచంలోని అతని ఆశ్రమాలన్నీ పరలోకంలో సాలెగూడు కన్నా బలహీనంగా పరిణమిస్తాయి.

గోడలు కట్టే ఎంతో మంది తమ గోడలను కూల్చుకుంటూ ఉంటారు. ఇతరుల కంటే తమను గొప్పవారుగా ఊహించుకునే ఎందరో ఇతరుల పాదాల క్రింద త్రొక్కించబడతారు. పరలోక పెనుతుఫాను ప్రపంచాన్నంటినీ తలక్రిందులు చేసి వేసిననాడు ఇది జరుగుతుంది. ఈ రోజు దేవుడు తన దూతల సమేతంగా ప్రస్ఫుటమవుతాడు. “మీరు మఇఆ వెనక ఏమీ వదిలారు? మీ ముందుకు దేన్ని అడ్వాన్సుగా పంపించారు?” అని ఆనాడు మనుషులందరినీ ప్రశ్నించటం జరుగుతుంది.

# తెలియదు పాపం!

నేడు ప్రజలకు అత్యంత సులభమైన పనేమిటంటే నోటికొచ్చినట్లు మాట్లాడటం. ఏదీ చెప్పకుండా మౌనంగా ఉండమంటే అది వారికి అత్యంత కష్టతరమయినదిగా తోస్తుంది. అయితే మాట్లాడటం అత్యంత క్లిష్టం అనిపించే రోజు చాలా త్వరలోనే రానున్నది. అప్పుడు ప్రజలు ఆలోచనలో పడిపోతారు. తాము జీవితాంతం మాట్లాడకుండా నోటిని అదుపులో పెట్టుకుంటే ఎంత బావుండేది! మా నోట మాట వెలువడకుండా పెదాలకు తాళం వేసుకుని ఉండే ఎంత బావుండేది అని పశ్చాత్తాపం పడతారు.

మనిషులలోకెల్లా అత్యంత అధికంగా ఉపద్రవానికి కారణభూతమయ్యేది నోరు (నాలుక). అయితే మనిషి తన నోటినే అన్నిటికన్నా ఎక్కువగా వినియోగిస్తాడు. సత్యస్వీకారం కొరకు ఇవ్వబడినది నోరు. కాని మనిషి తననోటి ద్వారా సత్యాన్ని తృణీకరిస్తాడు. మంచి మాటలు పలకటానికి ఉద్దేశించినది నోరు. కాని మనిషి తన నోటి ద్వారా చెడు మాటలను, కల్లోలానికి కారణమయ్యే మాటలను పలుకుతాడు. ఎవరితోనయినా వ్యవహారం చేస్తున్నప్పుడు మనిషి ఒక సమాధానం ఇచ్చి సంతృప్తుడైపోతాడు. ఆఖరికి తానిచ్చే జవాబు ఒక మనిషికి కాదని, దైవానికికన్న భావన కలిగినట్లయితే అతను మాట్లాడే బదులు మిన్నకుండిపోతాడు. పరువు కాపాడే బదులు పరువును పోగొట్టుకోవటమే అతని దృష్టిలో ఎక్కువ ప్రియతమం అవుతుంది.

ఇలాంటి విషయాలన్నింటికీ కారణమేమిటంటే మనిషి పొరబాటుగా తనకై తాను యజమానినని భావించాడు. అతి త్వరలోనే తన సృష్టికర్త, యజమాని ప్రస్ఫుటం కానున్న విషయం అతనికి జ్ఞాపకం లేదు. ఆయన తనను పట్టి నిస్సహాయపు గోతిలోకి నెట్టివేస్తాడన్న సంగతిని అతను మరచిపోయాడు.

రేపు తమకేం గతి పట్టనున్నదో ప్రజలకు తెలిస్తే వారి 'నేడు' వారికి రుచించదు. వారి అహంకారం కాస్తా అణకువగా మారిపోతుంది. రానున్న రేపటిని గురించి తెలుసుకోక పోయినందునే ప్రజల 'నేడు' వారిని విలాసాల్లో ముంచుతుంది.

# ప్రళయ గర్జన

ఎవరయితే నిజ భావంతో తమ ప్రభువును కనుగొంటారో వారు మరోమనిషిలా మారిపోతారు. పైకి వారు మామూలు మనుషుల్లానే కనిపిస్తారు. కాని వారి లోపలి మనిషి పూర్తిగా మరో మనిషి అయిపోతాడు. వారి జీవనస్థాయి మామూలు మనుషులకు భిన్నంగా ఉంటుంది.

అటువంటి వారు ప్రస్తుత ప్రపంచంలో ఉంటూ కూడా పరలోక వీధుల్లో విహరిస్తారు. ప్రపంచంలోని ప్రతి వస్తువు వారి కొరకు పరలోక ప్రతిబింబం అయిపోతుంది. నేటి కళాకాంతుల్లో వారికి పరలోక జిలుగులు కానవస్తాయి. నేటి దౌర్జన్యాలు వారిని నరకాన్ని జ్ఞప్తికి తెస్తాయి. వారు ప్రపంచంలోనే పరలోకాన్ని వీక్షిస్తారు. వారు జీవితంలోనే మరణ సందేశం ఆలకిస్తారు.

ప్రపంచంలో పరలోకాన్ని తిలకించే వాడే, అగోచరావస్థలో ఉంటూ గోచరావస్థలోకి ప్రవేశించగలవాడే వాస్తవంలో విశ్వాసి. అవిశ్వాసి కూడా పరలోకాన్ని కళ్ళారా తిలకించే రోజు వస్తుంది. కాని ప్రళయ గర్జనతో గోచర తెరలు చినిగిపోయినవాడు అతను దాన్ని చూస్తారు. అప్పుడు గోచర – అగోచరాల వ్యత్యాసం సమసిపోతుంది. కాని ఆ సమయంలో అతను దాన్ని చూడటం అతనికే మాత్రం ఆ ప్రయోజనం చేకూర్చదు. ఎందుకంటే అది విశ్వసించి సదాచరణం చేసే సమయం కాదు, చేసుకున్న కర్మలకు ఫలితం అనుభవించే లోకమది!

ప్రళయ దూత శంఖారావం పట్టుకుని నిలబడి ఉన్నాడు. ప్రభువాజ్ఞ కాగానే శంఖం పూరించి ప్రపంచమంతటినీ తలక్రిందులు చేసివేస్తాడు. అది అత్యంత భయంకరమైన ఘడియ అయివుంటుంది. ఆ సమయంలో మనిషి ఏదో చెప్పాలనుకుంటాడుగాని ఏదీ చెప్పలేడు. అతను నడవాలనుకుంటాడు. కాని అతని కాళ్ళు నడిచే శక్తిని కోల్పోతాయి.

# తీర్పు దినం

ఆ రోజు రానున్నది. అప్పుడు – ముందు వెనుకా పుట్టిన వారంతా దైవ సమక్షంలో నిలబెట్టబడతారు. ఒక్క విశ్వ ప్రభువు తప్ప ఆనాడు అందరి మాటలు పడిపోతాయి. ఆ రోజు కేవలం సత్యంతోనే బరువు ఉంటుంది. అదితప్ప మిగిలినవన్నీ బరువు కోల్పోతాయి. అది తీర్పు దినం అయివుంటుంది.

మనకు – ఆరోజుకు మధ్యనున్నది మరణం మాత్రమే. మనలో ప్రతి ఒక్కడూ ఒకానొక గమ్యంవైపుకు సాగిపోతున్నాడు. ఆ గమ్యస్థానం ఎటువంటిదంటే, అక్కడ శాశ్వతమయిన సుఖవిలాసమో లేక శాశ్వతమయిన యాతనో ఉంటుంది. గడిచే ఒక్కొక్కక్షణం మనల్ని ఆ గమ్యస్థానానికి దగ్గరలో పడవేస్తూ ఉంటుంది. పొద్దు అస్తమించిన ప్రతిసారీ మన వయసులో ఒకరోజు తగ్గిపోతూ ఉంటుంది. తరిగిన ఆ వయసులో రాబోయే ఆ గడ్డు దినం కొరకు కావలసిన సామాగ్రిని సమకూర్చుకునే అవకాశం ఇంక ఉండదు. మనకు జీవితంలో మరికొన్ని దినాలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఆ కొన్నిదినాల చేష్టల పర్యావసానాన్ని అనంతమయిన గడువులో అనుభవించవలసి ఉంది. దాని ఆరామం ఎంతో హాయిగా ఉంటుంది. దాని యాతన అత్యంత వృధాభరితంగా ఉంటుంది.

మృత్యువు దాపురించి, అనుభవించటం తప్ప ఆచరించాల్సిన అవసరం లేదని లోకంలోకి మనసు చేర్చకముందే మనం మన జీవితాలను సింహావలోకనం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. మనమంతా ఒక రోజున విశ్వప్రభువు ఎదుట నిలబడవలసి ఉంది. దేవుడు తన విశ్వసనీయులైన దాసుల్లో ఎవరిని చేర్చుకుంటాడో వారు ఎంతటి అదృష్టవంతులు! ఎందుకంటే వాళ్ళు మాత్రమే ఆనాడు గౌరవించబడతారు. దైవం చేత చీత్కరించబడిన వారు ఎంతటి దౌర్భాగ్యులు!! ఎందుకంటే, దాని తరువాత ఒక వారికి అవమానం తప్ప మరేదీ లభించదు.

# ఒకే అవకాశం

మానవుడు ఒక శాశ్వతమయిన ప్రాణి. అతని వయస్సులోని చాలా కొద్ది భాగం ప్రస్తుత ప్రపంచంలో గడుస్తుంది. మిగిలిన భాగమంతా పరలోకమనే మరో ప్రపంచంలో – మరణానంతరం – ముందుకు వస్తుంది. ప్రస్తుత ప్రపంచం ఆచరణా స్థలమైతే రానున్న ప్రపంచం తమ ఆచరణలకు ఫలితాన్ని అనుభవించేది!

పరలోకం కోసం ఎవరు ఏది చేసుకున్నా ఈ ప్రపంచంలోనే. ఆ తరువాత చేయవలసిందేమీ ఉండదు అనుభవించటం తప్ప! ప్రస్తుత ప్రపంచం తాత్కాలికమైనది. దీని గడువు బహు తక్కువ. ఎంతోమందిని మనం నిన్నటి దాకా చూసేవాళ్ళం. వారిప్పుడు మన మధ్యలేరు. అదేవిధంగా నేడు మనం ఎవరిని చూస్తున్నామో వారిని రేపు చేసుకుని బహుశా రేపే మన ప్రభువును చేరుకోవచ్చునేమో!

ప్రస్తుత ప్రపంచం తన చివరి క్షణమని భావించి మనిషి తన పరలోక సాఫల్యం కొరకు మంచి పనులు చేసుకోవాలి. ఆ తరువాత అతనికి అలాంటి అవకాశం దొరకబోదు. తప్పనిసరిగా ఫలితం వెలువడే పరీక్షను మనం నిత్యం ఎదుర్కొంటున్నాము. ఆ ఫలితాన్ని మనం బహు స్వల్పకాలంలో చవిచూస్తాము. ఆనాడు దాన్నుండి పారిపోయే మార్గమేదీ ఉండదు.

జీవితంలో మీరు గడిపే ఒక్కోక్షణం మీ పాలిట ఆఖరి క్షణమని మరువకండి. ఎందుకంటే ఆ ఘడియ మళ్ళీ మీ కొరకు తిరిగి రాదు. మన కొరకు ఒకే ఒక్క అవకాశం ఉంది – మనం దాన్ని సద్వినియోగం చేసుకున్నా చేసుకోకపోయినా అంతే. ఈ ప్రపంచం మనకు ఒకేసారి ఇవ్వబడుతుంది. – ఇక్కడ మనం మన కొరకు స్వర్గ ఫలాలు పండించుకున్నా, నరక సామాగ్రి సమకూర్చుకున్నా – అవకాశం మాత్రం ఒక్కటే.

# సిసలయిన గెలుపోటములు

ప్రపంచంలో ఒకడు సఫలీకృతుడుగా కానవస్తాడు. మరొకడు విఫలుడుగా కనిపిస్తాడు. ఈ కారణంగా ప్రజలు ఈ ప్రపంచాన్నే జయాపజయాల స్థలంగా భావిస్తారు. ఈ ప్రపంచంలోని స్వర్గమే స్వర్గమని, ఇక్కడి నరకమే నరకమని వారు అనుకుంటారు.

అయితే ఇది మోసం తప్ప మరొకటి కాదు. మరో జీవితంలో ముందుకు రానున్నదే సిసలయిన జయాపజయాలు. ఈ ప్రపంచంలో తమను విజేతలుగా ఊహించుకునే వారు, ముసుగు తొలగిపోగానే అక్కడి స్థితిని చూసి 'అరె! యదార్థమైతే మరోవిధంగా ఉందే!' అని ఆశ్చర్యం చెందుతారు. ఎవరు నష్టాన్ని చవిచూశారో ఎవరు లాభం పొందారో ఆ సమయంలో తెలిసిపోతుంది. మోసపోయిందెవరో, జాగ్రత్తపడిందెవరో – అప్పుడు అర్థమైపోతుంది. పరుగు పందెంలో ఎవరు వెనుకబడిపోయారో మరెవరు ముందంజ వేశారో తేలిపోతుంది. ఎవరు తమ శక్తి సామర్థ్యాలను ఫలవంతమయిన మార్గంలో వెచ్చించారో మరెవరు తమ శక్తియుక్తును తాత్కాలిక వ్యర్థ వ్యసనాల్లో వెచ్చించారో తెలిసిపోతుంది. ఎవరు గౌరవాదరణలకు నోచుకున్నారో ఎవరు పరాభవింపబడ్డారో ఆనాడు తేటతెల్లమైపోతుంది.

యదార్థానికి పరలోకంలో ఓడిపోయిన వారే ఓటమి పొందినవాడు, కాగా, పరలోకంలో గెలిచిన వాడే విజేత. ఎవరయితే అవకాశవాదులై తమ తెలివితేటలను ఉపయోగించి నేటి ప్రపంచంలో గౌరవ ప్రతిష్ఠలను అర్జిస్తున్నారో రేపటి ప్రపంచంలో వారి తెలివితేటలు నిష్ఫలమనితేల్తాయి. మరణానంతరం వారు పరలోకంలోకి అడుగు పెట్టినప్పుడు – అక్కడి పరిస్థితుల్లోనూ వారు గౌరవ స్థానాలు పొందాలని తాపత్రయపడతారు. కాని వారు దానికి అయోగ్యులుగా ఖరారవుతారు. ప్రాచీన కాలపు చేతి వృత్తి పనితనం కలవాడు నవీన పోకడలను అలవరచుకోని కారణంగా మార్కెట్లో ఎలా నెగ్గుకు రాలేడో అలాగే ఇతను కూడా పరలోక వాతావరణంలో విఫలుడైపోతాడు.

# అతి పెద్ద భూకంపం

భూకంపం దైవనిదర్శాల్లో ఒకటి. భూకంపం వచ్చిందంటే అది ప్రాపంచిక నమ్మకాలన్నింటినీ మిధ్యగా చేసివేస్తుంది. భూకంపం దృష్టిలో మేడలు మిద్దెలని, గుడిసెలు పూరిళ్ళని తేడా ఏమి లేదు. బలంతులైనా బలహీనులయినా అందరూ దాని దృష్టిలో సమానులే. శక్తివంతమయిన ఆశ్రయాలను పొందిన వారిని తలక్రిందులు చేసి వేసినట్లే అది నిరాశ్రయుల్ని సయితం తల క్రింతుల్ని చేసివేస్తుంది.

ఈ ప్రపంచంలో నివసించే వారికి ఆఖరికి ఏ గతి పట్టనున్నదో భూకంపం చూచాయగా తెలుపుతుంది. భూకంపం ఒక లాంటి చిరు ప్రళయం. అది పెద్ద ప్రళయానికి సంకేతం లాంటిది. అది సంభవిచినపుడు దాని ప్రచండమయిన ఘీంకారం ప్రజల మనోమస్తిష్కాలు దద్దరిల్లేలా చేస్తుంది. అప్పుడు నివాసగృహాలు పేకమేడల్లా కూలిపోతాయి. భూమిలోని క్రింది భాగం పైకి వస్తుంది. పై భాగం క్రింద ఖననం అయిపోతుంది. దైవిక శక్తుల ముందు తాను అశక్తుడినన్న సంగతిని ఆనాడు మనిషి గ్రహిస్తాడు. ఆనాడతను జరుగుతున్న తమాషాను కళ్ళతో చూడటం తప్ప ఏదీ చేయగలిగే స్థితిలో ఉండదు.

నేడు వస్తున్న భూ ప్రకంపనలకంటే ప్రళయం ప్రకంపన ఎన్నో రెట్లు పెద్దగా, తీవ్రంగా ఉంటుంది. ఆనాడు ఆశ్రయాలన్నీ విడిపోతాయి. ప్రతి మనిషీ తన తెలివితేటల్ని మరచిపోతాడు. ఔన్నత్యపు మీనారులన్నీ ఒకప్పుడు తమకంటూ ఉనికి లేనట్లే కుప్పకూలిపోతాయి. ప్రస్తుతమున్న వస్తువులన్ని సర్వస్వమని భావించేవాడే ఆనాడు ఆశ్రయం పొంది ఉంటాడు. నేడు ప్రజలు దైవాన్ని మరచిపోయి ఇతరత్రా నీడల క్రింద ఆశ్రయం పొంది ఉండగా, తాను మాత్రం దైవాన్నే నమ్ముకుని దేవుని ఆశ్రయాన్నే పొందిన వాడు మాత్రమే ఆనాడు విజేతగా నిలబడతాడు.

# విత్తనాన్ని బట్టి ఫలం

కోత కాలానికి ముందే నారువేసి నీరు పోసిన వాడే కోత కోయగలుగుతాడు. అందునా ఏ విత్తును నాటితే దాని ఫలాన్నే కోస్తాడు. పరలోక వ్యవహారమూ ఇంతే. మరణానికి ముందు చేసుకున్నదాని ఫలితాన్నే ప్రతి వ్యక్తీ పరలోకంలో పొందుతాడు. ఏ వ్యక్తయితే అసూయ, పగ, ద్వేషం, అన్యాయం, అక్రమం, స్వార్థ ప్రయత్నాల వైఖరిని అవలంభిస్తాడో అతను తన భూమిలో ముళ్ల విత్తనాలను, ముళ్ళ ఫలాలను పొందుతాడు. తద్భిన్నంగా ఎవరయితే న్యాయం, పరోపకారం, సత్యస్వీకార విధానాలను అనుసరిస్తాడో అతను ఫలవంతమయిన విత్తులను, తీపి ఫలాల మొక్కలను నాటాడన్నమాట. ఆ వ్యక్తి పరలోకంలో సుమధుర ఫలాలకు వారసుడవుతాడు.

మానవుడు ప్రపంచంలో తలపొగరు ప్రదర్శిస్తారు. అయినా తాను పరలోకంలో దేవుని విధేయులయిన దాసుల్లో చేర్చబడనని తలపోస్తాడు. వాడు లోకంలో విచ్ఛిన్నకర కార్యకలాపాలలో తలమునకలై ఉండి కూడా తాను పరలోకంలో నిర్మాణాత్మకమయిన ఫలితాలను పొందగలనని భావిస్తాడు. వాడు లోకంలో కేవలం వాక్పటిమపై తన జీవితాన్ని తీర్చిదిద్దుకుంటాడు. అయినా పరలోకంలో అది వాస్తవికత రూపంలో తనకు ప్రాప్తిస్తుందని భ్రమపడతాడు. అతని వద్దకు దైవ సందేశం వస్తుంది. దాన్ని తను స్వీకరించడు. అయినప్పటికీ అతను దేవుని ప్రియతమ దాసుల సరసన నిలబడగలనని ఊహించుకుంటాడు.

దేవుడు మనిషిని శాశ్వత సుఖాలకు నిలయమయిన స్వర్గం వైపుకు పిలుస్తున్నాడు. కాని వాడు మాత్రం ఈ మూనాళ్ల మిథ్యా భోగాలలో మునిగి తేలుతానంటున్నాడు. వాడు దేవుని పిలుపు వైపుకు పరుగెత్తుతాడు. తాను ప్రాప్తానికి నోచుకుంటున్నానని అతను తలపోస్తాడు. కాని వాడు కేవలం పోగొట్టుకుంటూ ఉంటాడు. వాడు ప్రపంచంలో ఇల్లుకట్టి తాను తన జీవితాన్ని తీర్చిదిద్దుకుంటున్నానని భావిస్తాడు. కాని యదార్థానికి వాడు ఇసుక గోడను మాత్రమే లేపుతున్నాడు. ఒక్క గాలి దెబ్బకు అది కూలిపోతుంది.

# అతి త్వరలో

పేరు ప్రతిష్ఠలను, సిరి సంతానాదులను, అధికారాన్ని ప్రతి మనిషీ ఇష్టపడతాడు. వాటిని పొందడానికి తన సర్వస్వాన్ని ధారబోస్తాడు. కాని ఏ ఒక్కడూ ఈ ప్రపంచంలో తన కోర్కెలన్నింటినీ ఆస్వాదించలేదని మృత్యు సంఘటనతేల్చి చెబుతుంది. ఏ వస్తువులను మనిషి ఈ లోకంలో అన్నిటికన్నా ఎక్కువగా పొందాలనుకుంటాడో వాటిని పొందజాలడు.

కొద్దిరోజుల్లోనే వదలిపోవలసి ఉన్నప్పుడు ఏ వస్తువునయినా సాధించి ప్రయోజనం ఏమిటి? అని మనిషి భావించినపుడు అతనిలోని పేరాశ నశిస్తుంది. ప్రపంచంలో దోపిడీ విధానాలన్నింటికీ అతను స్వస్తి చెబుతాడు. ఇక్కడ పొందడంలోనూ – పొందకపోవడంలోనూ పెద్దగా తేడాలేదన్నది యదార్థం. ఏ ప్రాప్తమయితే రానున్న రోజు కోల్పాటుకు కారణమవుతుందో అలాంటి ప్రాప్తానికి విలువ ఏముంటుంది? మనిషి సమస్తాన్నీ దారబోసి ఒకానొక వస్తువును ఎందుకు సాధిస్తాడు? దాన్ని పోగొట్టుకోవడానికా? ప్రతి జీవితం ఎట్టకేలకు మృత్యువాతన పడుతుంది. తనకు ఇష్టమయిన ఏ ఏ వస్తువులనయితే మనిషి తన చుట్టూ ప్రోగు చేసుకుంటాడో వాటన్నింటికీ వీడ్కోలు చెప్పి శాశ్వతంగా ఈ లోకం నుంచి నిష్క్రమిస్తాడు.

మనిషి 'నేటి'ని చూసి మురిసిపోతున్నాడు. వాడు 'రేపటి'ని మరచిపోయాడు. మనిషి ఇతరుల కొంపలు కూల్చి తన కొంపను తీర్చిదిద్దుకుంటాడు. చూడబోతే వాడు రేపు సమాధిలోకి చేర్చబడనున్నాడు. మనిషి ఇతరులపై తప్పుడు కూసులు బనాయించి వారిని కోర్టు కబేరీలకు ఈడుస్తున్నాడు. కాగా; దైవ దూతలు స్వయానా అతన్ని దేవుడని న్యాయస్థానానికి గొనిపోనున్నారు. మనిషి పరులను ఉపేక్షించి తన ఔన్నత్యపు గోపురాల్లో సంతుష్టుడై జీవిస్తాడు. కాని త్వరలోనే అతని గోపురం – ఒక్క ఇటుకైనా మిగలని రీతిలో – కూలిపోనున్నది.

# ధర్మకాంటా

పరీక్షాలయమైన ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ స్వాతంత్ర్యం ఉంది. ఎన్నో విషయాలు ఇక్కడ సంభవమే. ఇక్కడ ఒక వ్యక్తి ఇరుగు పొరుగు వారిని వేధిస్తూ కూడా ధార్మిక వేదికలపైన ప్రముఖుల సరసన కూర్చోగలడు. ఒక వ్యక్తి న్యాయకత్వం కొరకు ప్రాకులాడుతూ కూడా – సత్య ధర్మ ధ్వజవాహకునిగా, యోధునిగా కీర్తి నార్జించగలుగుతాడు. ఒక వ్యక్తి తన వారిపట్ల అన్యాయంగా ప్రవర్తిస్తూనే న్యాయం ధర్మాల పేరిట జరిగే సదస్సులలో అధ్యక్ష స్థానాన్ని అలంకరించడానికి ఆహ్వానించబడతాడు. ఒక వ్యక్తి ఒంటరితనంలో దైవ ధ్యానం అస్సలు చేయడు. కాని ప్రజా సమూహాలలో దైవ ధర్మ ధ్వజాన్ని ఎగురవేయడానికి సగర్వంగా ఏతెంచుతాడు. ఒక వ్యక్తిలో పీడితుల పట్ల ఎలాంటి దయార్ద్రత ఉండదు. అయినా పత్రికల్లో వాడు పేదల పెన్నిధిగా, దీనజన బాంధవుడుగా కొనియాడబడతాడు. ఒక వ్యక్తి వట్టి మాటలతో పొద్దుపుచ్చుతుంటాడు. అయినా భజన పరులు అతన్ని గొప్ప కార్యసాధకునిగా అభివర్ణిస్తుంటారు.

ప్రతి మనిషి నిజస్వరూపం దైవానికి తెలుసు. అయితే ఆయన ప్రపంచంలో మనిషి నిజ స్వరూపాన్ని దాచి ఉంచాడు పరలోకంలో అందరి బండారాన్ని బయట పెట్టేస్తాడు. దేవుని ధర్మకాటా నెలకొనే రోజు వచ్చి తీరుతుంది. ప్రతి మనిషీ ఆ తరాజులో తూయబడతాడు. ఎవరేమిటో, ఎవరేమికాదో అందరికీ తెలిసిపోతుంది. ఆ రోజు రావటం తథ్యం. ఎవరూ దాన్ని వాయిదా వేయలేరు. మరెవరూ దాన్నుండి తప్పించుకోలేరు. ఇప్పటినుంచే తతను దేవుని ధర్మ కాటాలో తూచుకుంటూ ఉండేవాడే సఫలీకృతుడు. ఎవరయితే “రేపు” దైవ ధర్మకాటాలో నిలబెట్టబడతాడో అతని కొరకు వినాశం తప్ప మరొకటి లేదు.

# మరణానంతరం

ప్రతి మనిషి ఏదో ఒకనాడు తాను మృత్యువు గడపపై నిలుచున్నట్లు తెలుసుకుంటాడు. అతని వెనుక అతను వదిలిన ప్రపంచం ఉంటుంది. అందులోకి ఇక అతను తిరిగి వెళ్ళలేడు. అతని ముందు చూస్తే తాను అడుగుపెట్టవలసిన లోకం ఉంటుంది. దాంట్లోకి అడుగు మోపకుండా తనను ఆపుకోలేడు.

తీర్పుదినం ప్రతి మనిషి వైపుకూ పరుగెత్తుకుంటూ వస్తోంది. ఆరోజు ప్రతి మనిషి తన నిజరూపంలో ముందుకు వస్తాడు. తనపై అతనెన్ని ముసుగులు వేసుకున్నప్పటికీ, ఎన్ని అందమయిన మాటలతో తన లోపాలను కప్పిపుచ్చుకున్నప్పటికీ ఆనాడు మాత్రం అతని గుట్టు రట్టవుతుంది.

ప్రస్తుత ప్రపంచంలో మనోవాంఛల దాస్యం చేసే ఒక వ్యక్తి తనను దేవుని నికార్సయిన దాసుడుగా చాటుకోవటం సంభవమే. ఒక మనిషి హోదా పట్ల ఎంతో మక్కువ ఉంటుంది. కాని అతను తన దృష్టిలో సత్యానికి మించినది ఏదీ లేదని చెప్పి సత్యధ్వజం చెబుతాడు. ఒక వ్యక్తి స్వలాభం, స్వార్థ ప్రియత్వాలనే పరమార్థాలుగా ఎంచుతూ, స్వార్థ బుద్ధితో అహోరాత్రులు పరిశ్రమిస్తూనే తనను తాను గొప్ప నిస్వార్థ జీవిగా, సత్యసందేశ ప్రతినిధిగా చాటుకుంటాడు. అనర్గళమయిన అతని ఉపన్యాసానికి ప్రజలు ముగ్ధులై అతను చెప్పేదంతా నమ్మేస్తారు.

కాని మనిషి జీవితంలో మరనం ఎంత చేదైన సంఘటనంటే అది ఈ రకమయిన ప్రయత్నాలన్నింటినీ మిథ్యగా ఖరారుచేస్తుంది. మరణానంతరం మనిషి ఏ లోకంలోనయితే ప్రవేశిస్తాడో అక్కడ ఈ రకమయిన బూటకపు ముసుగులన్నీ తొలగించబడతాయి. అతను తన సిసలయిన రూపంలో ముందుకు వచ్చేస్తాడు.

# దేవుని న్యాయ స్థానంలో

మరణం మన జీవితానికి అంతంకాదు. అది మన అసలైన జీవితానికి ఆరంభం. మనిషి తన ప్రభువు న్యాయస్థానంలో తుదిసారిగా తీర్పు కొరకు హాజరు పరచబడే ముందు అది ఆసన్నమవుతుంది.

మరణానికి పూర్వం మనిషి ముందు ఎన్నో పనుల్లో కనిపిస్తాయి. కాని మరణానంతరం అతని ముందు ఒకే ఒక్క పని ఉంటుంది – దేవుని శిక్ష నుండి తన్ను ఎలా కాపాడుకోవాలన్నదే ఆ పని. మనిషి దగ్గర సమయమున్నప్పుడు ఎన్నో పనులను ప్రారంభిస్తాడు. అయితే మనిషి దగ్గర కేవలం కొన్ని నిమిషాల సమయమే ఉందనుకోండి, అప్పుడేంచేస్తాడు? అతి ముఖ్యమైన పనులను మాత్రం చేసుకుంటాడు. నిర్ణయాత్మక ఘడియల్లో మనిషి ప్రాధాన్యత లేని పనులను, ద్వితీయశ్రేణి అంశాలను చూసుకునే పోకడకు పాల్పడడు.

మృత్యువు రావటానికి ఫలానా తేదీ లేక ఫలానా ఘడియ అని నిర్ణయించబడి లేదు. అది ఎప్పుడయినా రావచ్చు అని తెలిసినప్పుడే మనిషి దాని విషయంలో అప్రమత్తుడవుతాడు. అటువంటప్పుడు ఇతరులకు బోధనలు చేసేవారు అన్నిటికన్నా ముందు ప్రజలకు తెలియజెప్పాల్సినది మరణం గురించే. వారు నిత్యం ప్రజలను మరణం గురించి జాగరూత పరుస్తూ ఉండాలి. రేపటికి ముందే వారు ప్రజలను 'రేపటి' గురించి అప్రమత్తుల్ని చేయాలి.

ఇస్లాం సందేశం ఏమిటి? పరలోకం గురించిన హెచ్చరిక చేయడం! సమాధికి ఆవలనున్న వారి వ్యవహారం గురించి సమాధికి ఈవలనున్న వారికి ఎరుకపరచటం!! ఇస్లాం సందేశ ప్రదాత జీవన్మరణాలకు నడుమ నిలబడి ఉంటాడు. అతను మరో దరిననున్న ప్రపంచాన్ని చూసి మృతుల స్థితిగతులకు సజీవాలకు విడమరచి చెప్పేందుకు గాను మరణానికి ముందే మరణించవలసి ఉంటుంది.

# మహావిపత్తు

మనం నివసించే ఈధరణిలో అనుదినం ఘోర విపత్తు వస్తూనే ఉంది. అదేమిటంటే ప్రతిరోజు ప్రపంచ మానవాళిలో దాదాపు పది అక్షల మంది చచ్చిపోతున్నారు. రానున్న రేపటి కొరకు మృత్యుదూతలు తయారు చేసుకున్న లిస్టులో – ఈ నేలపై సంచరించే వారిలో – ఎవరెవరి పేరు ఉందో ఎవరికీ తెలియదు. మనలో ప్రతి ఒక్కరికీ మృత్యువు రానున్నది. మనలో ఏ ఒక్కరికీ తమ మరణం ఎప్పుడు సంభవిస్తుందో తెలి4యదు. అలాగే ఎవరి మధ్యనయితే మనం కలసిమెలసి జీవిస్తున్నామో వారిలో రేపు ఎవరి వంతు వస్తుందో కూడా మనకు తెలియదు.

రానున్న ఆ సమయం మనలో ప్రతి ఒక్కరివైపు పరుగెత్తుకుంటూ వస్తోంది. రేపు తనకు మరణం వస్తే తానొకరి మాట వినలేనని, తన మాటను ఒకరికి వినిపించలేనని సజీవుడైన ప్రతి ఒక్కడూ భయపడుతున్నాడు.

చేయవలసిన అసలు పని ఏమిటి? అని పరిస్థితుల ఈ స్వరూపం చెబుతుంది. చేయవలసిన అసలపనేమిటంటే మనలో ప్రతి ఒక్కరూ పరలోక చింతన చేయాలి. జీవితపు ఈ చేదు వాస్తవాన్ని గురించి ఇతరులకు జాగరూత పరచాలి. ప్రపంచ జనాభా నాలుగువందల కోట్ల ఉంటే మనం నాలుగు వందల పనులు చేయాలన్న మాట! ఎందుకంటే నేటి ప్రతి మనిషీ యదార్థాన్ని విస్మరించాడు. ప్రతి ఒక్కరికీ ఈ యదార్థాన్ని అందజేయాల్సిన అవసరం ఉంది. ఏదైనా పెద్ద విపత్తు ముంచుకు వస్తుందంటే చిన్న చిన్న విషయాలను మరచిపోవటం జరుగుతుంది. మరణం నిస్సందేహంగా అన్నిటికన్నా పెద్ద తుఫాను. దీని భావన గనక మనిషికి కలిగినట్లయితే అన్నిటికన్నా అధికంగా అతను మరణం గురించి ఆలోచిస్తాడు. అన్నిటికన్నా ఎక్కువగా మరణం గురించే చర్చిస్తాడు.

# పరలోక ప్రకటన

"ప్రళయం ఒకనాడు వచ్చి తీరుతుంది. అప్పుడు పరమ ప్రభువు ప్రజలందరి దగ్గర నుంచి లెక్క తీసుకుంటాడు. తరువాత ప్రతి ఒక్కరికీ వారి కర్మను బట్టి బహుమానం ఇవ్వటమో, శిక్ష విధించటమో జరుగుతుంది". – ఈ సత్యాన్ని అన్ని జాతుల వారికి వినిపించడానికే ముస్లిములు విశ్వప్రభువు తరపున నియుక్తమయ్యారు. ఈ నియామకం వర్తమానం మరియు భవిష్యత్తులతో వారిని కట్టిపడేసింది. దైవ సందేశాన్ని సర్వసామాన్యం చేస్తూ ఉన్నంతకాలమే దైవసన్నిధిలో వారికి విలువ ఉంటుంది. వారు గనుక ఈ మహదాశయం కొరకు నడుం బిగించకపోయినట్లయితే దైవ సమక్షంలో వారికెలాంటి విలువా ఉండదు.

ఈ కర్తవ్యాన్ని వారు విస్మరించారంటే, వారు చేసే మరేయితర కార్యమూ స్వీకార యోగ్యమవదు. ఒకవేళ వారు ధర్మం మరియు ముస్లిం సమాజం పేరిట ఏదన్నా ఘనకార్యానికి పూనుకున్నప్పటికీ దానికి విలువ ఉండదు. సందేశ ప్రధాన కార్యాన్ని విస్మరించాక, దేవుడు వారిని వారి శత్రువులకు అప్పగిస్తారు. ఇతర జాతులు వారిని లోబరుచుకుంటారు. ఇతరత్రా ప్రాతిపదికలపై వారు ప్రారంభించిన ఇస్లామీయ కార్యకలాపాలు కూడా శత్రువుల వాతన పడతాయి. స్వయం కల్పిత భావనలతో వారు ఎన్ని ఊహాలోకాల్లో విహరించినా, ఎన్ని కాకిలెక్కలు వేసుకున్నా పరిస్థితుల నిర్దాక్షిణ్య స్వరూపం మాత్రం గొంతెత్తి ఘోషిస్తూనే ఉంటుంది. దేవుడు వారిని విడిచి పెట్టేశాడని!

ప్రపంచ జాతుల ముందు పరలోక ప్రకటన చేయడానికి ముస్లిములు గనక పూనుకోకపోతే దైవసన్నిధిలో వారికెలాంటి విలువా ఉండదు. ప్రాపంచికంగా, పారలౌకికంగా కూడా వారు పనికి రాని వారైపోతారు. ఈ యదార్థాన్ని గ్రహించటానికి యూదుల చరిత్రచాలు. మనిషిపై మోపబడిన బాధ్యతను బట్టి అతని విలువ తెలిసివస్తుంది. మరి ముస్లింలు తమ బాధ్యతనే నిర్వర్తించకపోతే తదనంతరం తమ స్వామి సన్నిధిలో వారికేపాటి విలువ ఉంటుంది.

# సందేశ బాధ్యత

ప్రపంచంలో వరద వస్తూ ఉంటుంది. ప్రళయ దినంనాటి ఉధృతమయిన వరదవెల్లువను సంకేత ప్రాయంగా తెలియజేయటానికే ప్రపంచంలో వరదలు వస్తూ ఉంటాయి. ప్రతి ఏటా మననాటి వచ్చే వరదల వంటిదే ప్రళయ వరద. అయితే అది ఆగ్రహోదగ్రంగా ఉంటుంది. అది జనావాసాలను, నగరాలను ముంచేస్తుంది. రాకున్న ఆ వరద వచ్చేసినపుడు మన రక్షక కట్టడాలన్నీ కొట్టుకుపోతాయి. అది ఎంత ఉధృతంగా మనల్ని దిగ్భంధనం చేస్తుందంటే పర్వత శిఖరాలు కూడా దాని ముందు మనకు ఆశ్రయమివ్వలేక పోతాయి.

వరద రాకముందే తనకోసం ఓడను నిర్మించుకున్నవాడు మాత్రమే ప్రాపంచిక వరదలో రక్షించబడతాడు. అలాగే తనను నిర్నిబంధంగా దైవానికి అప్పగించి, దేవుని ఓడలో పయనమయ్యేవాడు మాత్రమే పరలోక వరదలో కాపాడబడతాడు.

నేడు ప్రపంచంలో అత్యంత ముఖ్యమయిన పనేమిటంటే రానున్న ఆ ప్రళయ వరద పట్ల ప్రజల్ని అప్రమత్తం చేయటం. ఈ లక్ష్యం కొరకే దేవుడు తన ప్రవక్తను పంపాడు. తీర్పు దినం నాడు పరమ ప్రభువు చెరలో చిక్కుకున్నప్పుడు మాకు ముందుగా హెచ్చరించబడని విషయమై మమ్మల్ని పట్టుకోవటమేమిటి? అని ప్రజలు ప్రశ్నించకుండా ఉండటానికి గాను దేవుడు తన 'వార్నర్లను' పంపాడు.

ఇప్పుడు ఏ ప్రవక్తా రాబోడు. అయితే ఈ పని మాత్రం నియమబద్ధంగా కొనసాగుతుండాలి. దైవ దౌత్య పరిసమాప్తి తరువాత ఈ కార్యం ముస్లిం సమాజంపై మోపబడింది. పరలోక పర్యవసానాన్ని గురించి అన్ని జాతుల వారికి ఎరుకపరచే బాధ్యత ముస్లిముది. దేవుని ఆ వరద పెల్లుబకకముందే, ప్రజలను అప్రమత్తుల్ని చేసే అవకాశం చేజారిపోకముందు, తమ హెచ్చరికలను వినే ప్రజలు ధరణిపై నుంచి అంతమొందకముందే ముస్లిములు తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలి.

# అప్పుడేమౌతుంది?

దేవుని న్యాయస్థానం నెలకొన్నప్పుడు విచిత్రకరమైన పరిస్థితి ఎదురవుతుంది. అప్పుడెవరూ కస్సుబుస్సుమనలేరు. విషయాన్ని త్రోసిపుచ్చే ఆస్కారం ఉండదు. ప్రపంచంలో విలువలేని వాడుగా ప్రజలచేత పరిగణించబడి, ఛీత్కరించబడిన వ్యక్తి ఆనాడు దేవుని న్యాయస్థానంలో అందరికన్నా ఎక్కువ విలువకు సంతరించుకుంటాడు. నేడు ప్రజలు ఎవరినయితే అనామకుడుగా భావించి గుర్తించరో అతడే రేపు దైవసమక్షంలో కీలకమయిన వ్యక్తిగా నిలబడతాడు. అతనిచ్చే సాక్ష్యంపైనే అనేక మంది భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

ప్రపంచంలో గొప్ప ఉపన్యాసకులుగా ఖ్యాతి నొంది పరలోకంలో మూగవారిగా నిలబడిన వారి పరిస్థితి ఎంత దయనీయమైనది! ప్రపంచంలో శ్రీమంతులుగా, పరువు ప్రతిష్ఠలు గలవారుగా చెలామణి అవుతూ అక్కడ తమను అత్యంత నిస్సహాయులుగా, దరిద్రులుగా కనుగొన్న వారి స్థితి కూడా ఎంత నికృష్టమైనది!! మరి కొంతమంది ఎటువంటి వారంటే వారి ముసుగులు తొలగించిన తరువాత వారికి అసలు రంగు బయటపడుతుంది. ప్రపంచంలో ధర్మ నిష్ఠాపరులుగా చెలామణి అయ్యే వారు ముసుగు తొలగించేసరికి బూటకపు మనుషులుగా కానవస్తారు. వారి నిజస్వరూపాన్ని చూసి ప్రజలు నివ్వెరపోతారు. ఆనాడు ఎన్నో తెలుపులు నలుపులుగా కనబడతాయి. నేటి ఎన్నో కళాకాంతులు ఆనాడు కళాహీనంగా గోచరిస్తాయి.

ప్రస్తుత ప్రపంచంలో మనుషులు కృత్రిమ గిలాపులు ఎన్నింటినో కప్పుకుని ఉన్నారు. మాటకారి అందమైన తన పదజాలాలతో తన ఆంతర్యాన్ని కప్పుకున్నాడు. ఇంకొకడు ప్రాపంచిక జిలుగు వెలుగులతో తన లోపాలను దాచుకుంటున్నాడు. అయిదే పరలోకంలో వారి పదజాలాలు, వారి కళాకాంతులన్నీ వారి నుండి కొల్లగొట్టబడతాయి. ఆరోజు ప్రతి మనిషీ తన నిజ స్వరూపంలో ముందుకు వచ్చేస్తారు. ఈ రోజు ఎంత కఠినమైనదై ఉంటుంది?! దాని ఉగ్రరూపం గురించి ప్రజలు నేడే తెలుసుకున్నారంటే వారి మాటల మూటలు మాయమైపోతాయి. ఏ వస్తువులోనూ వారికి రుచి ఉండదు. ప్రపంచంలోని అగౌరవం వారికెంత అర్థరహితంగా కనిపిస్తుందో ఇక్కడి గౌరవం కూడా అంతే అర్థరహితంగా అనిపిస్తుంది.

# ఇస్లాం సారం

విశ్వాసి (మోమిన్) అంటే ఎవరు? అతని లక్షణం ఏమిటి? విశ్వాసి ఎవరంటే, అతను ప్రళయదూత అయిన ఇస్రాఫీల్ శంఖం పట్టుకుని నిలబడి ఉండటాన్ని కళ్ళారా తిలకిస్తూ ఉంటాడు. దైవాజ్ఞ అయిన మరుక్షణమే ప్రళయదూత శంఖం పూరించి యావత్తు ప్రపంచాన్ని అతలాకుతలం చేయడానికి సిద్ధమై ఉన్నాడని అతను గ్రహిస్తాడు. తిరస్కారి – మరియు విశ్వాసికి మధ్య వాస్తవంలో నున్న వ్యత్యాసం ఏమిటంటే తిరస్కారి (కాఫిర్) ఇహలోక దృష్టితో జీవిస్తాడు. విశ్వాసి (మోమిన్) పరలోక దృష్టితో జీవిస్తాడు.

ఇస్లాం భావం ఏమిటంటే జీవితం దైవం మరియు పరలోక స్మరణలో గడిచిపోవాలి. ఇక్కడ మనిషి తన ప్రభువును ఆధ్యాత్మిక స్థాయిలో కలుసుకుంటాడు. అయితే ఇస్లాంను అవలంబించే వారిలో అధోగతి వచ్చిందనుకోండి. అప్పుడు ఇస్లాం స్పిరిట్ మటుమాయమైపోతుంది. కేవలం దాని బాహ్య కోణం మాత్రం మిగిలి ఉంటుంది. ఇస్లాం తన స్థాయి నుంచి దిగిపోయి దాని అనుయాయుల స్థాయిలో నిలిచిపోతుంది.

పర్యవసానంగా ఎప్పుడో అగోచర దేవునితో వారి సంబంధం బలహీనమైపోతుంది. అయితే కానవచ్చే దేవుళ్ళు మాత్రం బాగా చర్చనీయాంశం అవుతారు. ఏకాంతంలో దైవానికి నివేదించుకుని కుమిలిపోవటం అరుదైపోతుంది. అయితే ఇస్లాం పేర హంగామా మాత్రం ఎంతగానో జరుగసాగుతుంది. నమాజ్ ప్రజల మనో వికాసానికి దోహదకారి కాదు, అయితే మస్జిదులు మాత్రం కళకళలాడుతూ ఉంటాయి. ఉపవాసాల నుండి నిష్ఠ, సాత్వికతలు పలాయనమై వాటి స్థానే సహ్రీ, ఇఫ్తారీల ఆర్భాటం జాస్తి అయిపోతుంది. పండుగల్లో దైవదాస్య భావం తొణికిసలాడదు, దానికి బదులు వ్యర్థ కార్యకలాపాలు ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటాయి. ప్రవక్త ప్రజా జీవితాలకు మార్గదర్శకుడుగా మిగలడు, అయితే ప్రవక్త పేరుపై సభలో, ఉత్సవాలు మాత్రం విరివిగా జరుగుతాయి. ఇవన్నీ ఉచ్ఛస్థితికి కాదు, అధోగతికి మాత్రమే తార్కాణాలు.

చెప్పవచ్చిందేమిటంటే, దైవధర్మాన్ని మన ప్రాపంచిక జీవితంలో సక్రమంగా అన్వయింపజేసుకోవాలి. లేకుంటే....?

# జన సందోహం మధ్యలో నిశ్శబ్దం

మత ధర్మం ఒక జాతీయ సంప్రదాయంగా మారిపోయిననాడు వింత పరిస్థితి నెలకొంటుంది. ధర్మంపేరిట ఎన్నో ఉత్సవాలు, ఆడంబరాలు జరుగుతుంటాయి. కాని సిసలయిన ధర్మం ఎంత అరుదైపోతుందంటే అన్వేషించినా ఎక్కడా కనబడదు.

నేడు మిల్లత్ (ముస్లిం సమాజం) పరిస్థితి ఇంచుమించు ఇలాగే తయారయింది. నమాజు చేసే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. కాని దైవభక్తితో ఆయన ముందు వంగేవారే కనిపించటంలేదు. సత్య ధర్మం కొరకు ఘోషించే వారెందరు ఉన్నారు. కాని సత్య ధర్మం కోసం సంయమనం పాటించే వారులేరు. ముస్లిం సమాజాన్ని వినాశం నుండి కాపాడటానికి ప్రతివ్యక్తీ యోధుడుగా మారాడు. కాని వ్యక్తిని వినాశం నుండి రక్షించాలని ఎవరూ చింతించటం లేదు. ప్రతి ఒక్కరూ తన ధర్మనిరతి విషయంలో జాగ్రత్త పడుతున్నాడు. కాని ఇతరులు ధర్మనిష్ట గురించిన చింతన ఎవరికీ లేదాయె. అరుగులపై కూర్చుని దైవభక్తిని చాటుకునేవారి సంఖ్యకు కొదవలేదు. కాని ఏకాంతంలో దైవ ధ్యానం చేసే వారే కరువైపోయారు. దైవధర్మాన్ని యావత్ జగత్తులో స్థాపింపజేయాలని ప్రతి వ్యక్తి ఉవ్విళ్ళూరుతున్నాడు. కాని తన వ్యక్తి జీవితంతో దాన్ని ప్రతిష్ఠింపజేయాలన్న ధ్యాస ఎవరికీ లేదు. తీరిక అంతకన్నా లేదు. ప్రతి వ్యక్తి దగ్గరా అందమైన పదజాలాలు కుప్పతెప్పలుగా పడి ఉన్నాయి. కాని సదాచరణ ఖజానా ఎవరివద్దా లేదు. స్వర్గంలోనే తాళం చెవులు అందరి దగ్గరా ఉన్నాయి. అయితే నరకాగ్ని జ్వాలల్ని తలచుకుని భయపడే అవసరం ఉందని ఎవరికీ అనిపించటం లేదు. ప్రాపంచిక జీవితంలో పౌర లౌకిక ప్రకంపనలను పుట్టించే కళాకాంతులు గల ఇస్లాంవైపుకు ప్రతి ఒక్కరూ ఎగబడుతున్నాడు. కాని ఇస్లాంతో వాస్తవానికి ఎవరికీ శ్రద్ధాసక్తులు లేవు.

ప్రజాసందోహాల మధ్య నెలకొని ఉన్న ఈ గంభీరమైన నిశ్శబ్దాన్ని బహుశా ఆకాశం ఇంతకు ముందెన్నడూ చూడలేదేమో.

spiritofislam.co.in cpsglobal.org goodwordbooks.com

**Goodword Quran App**



Download the free app and access the complete text and audio of the Quran in numerous languages

Inspire yourself with daily quotes, articles, videos and audios anywhere

Share Quran passages on social media, as texts, or via email

App Store Google Play



To inspire yourself with spiritual content, please visit:

mwk.is
mariakhan.in
goodword.net
cpsglobal.org
quranonline.org


Goodword


Goodword Books
I, Nizamuddin West Market, New Delhi - 110 013
Tel. +9111-41827083
Mob. +91-8588822672
email : info@goodwordbooks.com
www.goodwordbooks.com
www.mwkhan.com


**Contact : 9394003049, 9573522690**


This pamphlet is copyright free. Goodword gives permision to translate or publish this pamphlet into any language.


















Published by :
Habib Mohd
1272, Road No. 63,
Jubilee Hills, Hyderabad - 500 033.